విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 06-09-2025 | సంపుటి : 11 | సంచిక : 209 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధి

**అత్యవసర సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు**

**ఎయిమ్స్ వైద్యులను రప్పించాలని ఆదేశం**



అమరావతి,సెప్టెంబర్5 :గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో గత రెండు నెలలుగా సంభవిస్తున్న వరుస మరణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలని, అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. ఇప్పుడు అనారోగ్యంతో ఉన్న తురకపాలెం గ్రామస్థులకు 'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలు ఉన్నట్టు- వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని,72 గంటల్లో రిపోర్టులు వస్తాయని సీఎంకు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ -టె-న్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు. 'ఎయిమ్స్' సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించాలని, అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

**హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి**

**జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు**

**ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

విజయవాడ,సెప్టెంబర్5: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు- స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ-చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ-లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు- చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే



డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

**ఏపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ**

**పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి**



న్యూఢిల్లీ,సెప్టెంబర్5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

**ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం**


**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి**




న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ఆర్ఎన్ఎ):మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## లెక్చరర్‌గా కాదు.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పా


విజయవాడ, సెప్టెంబర్ 05: భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి రోజు తాను ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటానన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేమన్నారు. తాను కూడా టీచర్ కావాల్సిందన్నారు. లెక్చరర్‌గా చేరాలని యూనివర్సిటీ వీసీ తనను కోరారని తెలిపారు. లెక్చరర్‌గా కాదు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆయనకు తెలిపానని చెప్పారు



## రాష్ట్రంలో అవసరాలకు తగ్గట్లుగా యూరియా

**సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు మంత్రి సూచన**



అమరావతి,సెప్టెంబర్5:రాష్ట్రంలో యూరియా నిల్వలు తగిన్ని ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పంపిణీ, సరఫరాపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా పంపిణీలో సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు అధిగమించాలన్నారు. భవిష్యత్ అవసరాల కోసం రబీ సీజన్‌కు 9.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.అధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందజేయాలని కలెక్టర్లను కోరారు. కడప జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

## 34 వాహనాల్లో మానవబాంబులు..

**బెదిరింపు మెసేజ్‌తో హైఅలర్ట్**

ముంబై: ముంబైకి బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. 34 వాహనాల్లో 400 కిలోల ఆర్డీఎక్స్ నగరంలోకి ప్రవేశించాయని, నగరం మొత్తాన్ని పేలుళ్లతో కుదిపేయనున్నామని పేర్కొంటూ బెదిరింపు సందేశాలు వచ్చినట్టు పోలీసులు తెలిపారు. 'లష్కర్ ఏ జిహాదీ' అనే ఖాతా నుంచి ఈ బెదిరింపు వచ్చిందని, 14 మంది పాక్ ఉగ్రవాదులు ఇప్పటికే భారత్‌లోకి చొరబడినట్టు కూడా అందులో పేర్కొన్నారని వివరించారు.కాగా, బెదిరింపు సమాచారంతో ముంబై పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు బలగాలను అప్రమత్తం చేశారు.

# సంపాదకీయం

శనివారం 06-09-2025

## కర్మ రిటర్న్...

రాజకీయాలు చేయవచ్చు కానీ.. ప్రత్యర్థి పార్టీలు లేకుండా చేయాలని.. వాటిని నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నం అత్యంత ప్రమాదకరం. అది వికటిస్తే ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు తెలుస్తోంది. సొంత కుమార్తె కవిత ఆరోపణలతో కెసిఆర్ పార్టీ ఇప్పుడు సతమతం అవుతోంది. ఆ పార్టీ అసలు తెలంగాణలో నిలబడుతుందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లను సాధించింది కేసీఆర్ పార్టీ. కానీ అక్కడకు ఎనిమిది నెలల వ్యవధిలోనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని ఆ పార్టీలో ప్రకంపనలు రేగుతున్నాయి. ఒకవైపు పార్టీ పతనం అవుతుండగా.. మరోవైపు ఆ కుటుంబం సైతం ప్రజల్లో చులకన అవుతోంది. అయితే ఈ విషయంలో కెసిఆర్ మాదిరిగానే జగన్ పరిస్థితి ఉంది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకనుమరుగైతే తప్ప తన పార్టీ బతకదని కెసిఆర్ కు తెలుసు. పోనీ తన మాటను గౌరవించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నైనా గౌరవంతో చూశారా అంటే అది లేదు. ఆ పార్టీని ఎంత దెబ్బతీయాలో అంతలా తీశారు. కాంగ్రెస్ పార్టీ నేతలతోనే కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిపించిన ఘనత కూడా కెసిఆర్ కే దక్కుతుంది. అందుకే కర్మఫలం అనేది ఎవ్వరికీ విడిచిపెట్టదు. ఇప్పుడు కెసిఆర్ కు జరుగుతోంది అదే. ముందు ఆ పార్టీ బతుకుతుందా? లేదా? అన్నది చూడాలి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీని పూర్తిగా నాశనం చేయాలని చూశారు. ఆ పార్టీని దారుణంగా దెబ్బతీయాలని ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు ఎన్టీఆర్ కూతురు, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ని నిండు సభలో అవమానించారు. తన సహచరులు దారుణ వ్యాఖ్యలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అంతటితో ఆగకుండా చంద్రబాబును జైల్లో పెట్టించారు. అప్పటి కొందరు కేంద్ర పెద్దల సాయంతో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడానికి పన్నాగం పన్నారు. అయితే ఆయన ఒకటి తలిస్తే.. ప్రజలు ఒకటి తలచినట్టు.. తెలుగుదేశం పార్టీకి విజయం అందించి. జగన్మోహన్ రెడ్డి పన్నాగాన్ని తిప్పికొట్టారు ప్రజలు. అయితే ఇప్పుడు కర్మఫలం జగన్మోహన్ రెడ్డికి సైతం విడిచిపెట్టడం లేదు. ఏ పార్టీని నాశనం చేయాలని చూశారో.. ఏ కూటమి పార్టీలను తక్కువ చేసి మాట్లాడారో.. మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అన్నారో.. ఇప్పుడు అదే జరిగింది. కర్మఫలం అనేది జగన్మోహన్ రెడ్డికి వెంటాడడం ప్రారంభించింది. తెలంగాణలో కేసీఆర్కు కాళేశ్వరం ప్రాజెక్ట్.. ఏపీలో జగన్మోహన్ రెడ్డికి మద్యం కుంభకోణం.. ఈ రెండు ఇప్పుడు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కాసులు కొల్లగొట్టారు నాటి పాలకులు. మద్యం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని పక్కకు తప్పించారు. అందుకే ఇప్పుడు ఏ పార్టీలు నిర్వీర్యం కావాలని కోరుకున్నారో.. ఇప్పుడు అదే పార్టీలు కర్మఫలం రూపంలో వెంటాడుతున్నాయి. కర్మ ఫలం అంటే ఇప్పుడు సరికొత్త నిర్వచనం గా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డిలను చూపిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల జోలికి పెద్దగా వెళ్లదు. తమ పార్టీలో విలీనం చేసుకునేందుకు ప్రయత్నించదు. అవసరమైన సమయంలో ప్రాంతీయ పార్టీలకు చెందిన రాజ్యసభ సభ్యులను తమ పార్టీకి చేర్చుకుంటుంది కానీ, దేశంలో ప్రాంతీయ పార్టీలను తనలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. ఎందుకంటే బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆ రాష్ట్రాల్లో ఎక్కువ శాతం ఓట్లు కలిగి ఉంటాయి. జాతీయ పార్టీలకు మించి ప్రాంతీయ పార్టీలకు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. అందుకే వాటిని భయపెట్టో, బతిమాలో తమకు మద్దతును తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విలీనం అన్న ప్రశ్నే ఉత్పన్నం కాదన్నది ఇప్పటి వరకూ జరిగిన రాజకీయ పరిణామాలు చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది... మహారాష్ట్రలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో భయపెట్టి శివసేనను చీల్చింది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ జోలికి పోలేదు. ఇక ఢిల్లీలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై కేసులు బనాయించి జైల్లోకి తోసి ఢిల్లీలో అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో తమిళనాడులో డీఎంకే జోలికి కూడా పోలేదు. అక్కడ అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. ఇప్పుడు విజయ్ పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోనూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతో కూటమితో ఉన్నప్పటికీ అక్కడ కూటమికి ప్రత్యర్థిగా ఉన్న జగన్ జోలికి బీజేపీ వెళ్లడం లేదు. జగన్ మద్దతు ఎప్పటికైనా తమకు అవసరమని భావించడంతోనే పదకొండు నెలల నుంచి జగన్ పై ఉన్న కేసులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని కూడా అదే రకంగా దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. అవసరమైతే పొత్తు పెట్టుకోవడం లేకుంటే తమకు అవసరమైన సమయంలో మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తుందే తప్ప తన పార్టీలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఒంటరిగా పోటీ చేయా లని బీజేపీ గట్టిగా భావిస్తుంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని ఇప్పటికే నేతలు స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి రావడానికి అవసరమైన మద్దతు పొందేందుకు మాత్రమే ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ను కానీ, తెలంగాణలో కేసీఆర్ ను కాని బీజేపీ తమకు వ్యతిరేకంగా మలచుకోదు. జగన్, కేసీఆర్ లు కాంగ్రెస్ కు శత్రువులు కావడంతో తమకు మిత్రులుగానే చూడాలనుకుం టుంది. అదే బీజేపీ స్ట్రాటజీ. రానున్న కాలంలోనూ ఏపీ, తెలంగా ణలలో అలాగే ఆ పార్టీ రాజకీయంగా అడుగులు వేయనుంది.

# కొత్త దశలోకి భారత్- చైనా సంబంధాలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5, ఎఎఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి. ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. 2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్పడింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్‌సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు. భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది. ఈ బలమైన ఆర్థిక నేపథ్యంలో భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. అదే సమయంలో, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా నీటిలో కరిగే ఎరువుల తయారీ టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవడం ద్వారా చైనా నుంచి ఎరువుల దిగుమతులను గణనీయంగా తగ్గించింది. భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నప్పటికీ, పూర్తిగా నమ్మడం లేదు. 1962 యుద్ధం, నెహ్రూ హయాంలో చైనా దురాక్రమణలు, టిబెట్ విషయంలో అనుమానాలు వంటి గత అనుభవాల నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాలు సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడటం, ఎల్‌ఏసీని గౌరవించడం, శాంతి కొనసాగించడం చైనాతో సంబంధాలను నిర్వహించడంలో భారత్ యొక్క వ్యూహాత్మక దృష్టిని చూపిస్తున్నాయి. అదే సమయంలో, భారత్ అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య, రాజకీయ సంబంధాలను బలోపేతం చేస్తోంది. జపాన్‌తో 10 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందం, బుల్లెట్ రైలు చర్చలు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలు భారత్ యొక్క బహుముఖ విధానాన్ని సూచిస్తున్నాయి. ఈ వ్యూహం ద్వారా భారత్ చైనాకు దగ్గరవుతూనే, దాని ఆధిపత్యానికి లొంగకుండా, అమెరికా ఒత్తిడిని తట్టుకునే సమతూక విధానాన్ని అవలంబిస్తోంది.

# ఎట్లుండె... ఎట్లాయ్యె...

హైదరాబాద్, సెప్టెంబర్ 5, శీర్షిక చదవగానే ఎక్కడో విన్నట్లు ఉంది కదా.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ స్లోగన్ 'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లమారె తెలంగాణ'ను కాస్త మార్చాం. ఎందుకంటే ఇప్పుడు ఆ స్లోగన్ బీఆర్ఎస్‌కు సరిగ్గా సరిపోతుంది. పవర్ పాలిటిక్స్, ఆధిపత్యపోరు అంతర్గత కలహాలతో పార్టీ సతమతమవుతోంది. తెలంగాణ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న పార్టీ, ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో బలంగా ఉద్భవించి, దాదాపు ఒక దశాబ్దంపాటు అధికారంలో కొనసాగిన ఈ పార్టీ, ఇప్పుడు ఓటమి, నాయకుల బయటకు వెళ్లడం, కీలక నాయకుల దూరం వంటి సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. వీటికితోడు తాజాగా అంతర్గత కొట్లాటలు క్యాడర్‌లో అనేక అనుమానాలు, ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ 2001లో కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడింది. తెలంగాణ ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ఈ పార్టీ, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ వ్యూహాత్మక నాయకత్వం, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత వంటి కుటుంబ సభ్యుల బలమైన మద్దతు, రాష్ట్ర ప్రజల ఆదరణతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలమైన శక్తిగా మార్చాయి. 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలతో పార్టీ తన ఆధిపత్యాన్ని స్థిరపరిచింది. అయితే, ఈ విజయాల వెనుక కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అధికారంలో ఉండగా, బీఆర్ఎస్‌పై వ్యతిరేకత పెరగడం, ఆరోపణలు, కొన్ని విధానాలపై విమర్శలు బలపడ్డాయి. ప్రజల అసంతృప్తి, ప్రతిపక్షాల బలోపేతం క్రమంగా బీఆర్ఎస్ బలాన్ని సన్నగిల్లేలా చేశాయి. 2022లో కేసీఆర్ జాతీయ రాజకీయ ఆకాంక్షలతో టీఆర్ఎస్ పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ )గా మార్చారు. ఈ నిర్ణయం పార్టీ దృష్టిని తెలంగాణ రాజకీయాల నుంచి జాతీయ స్థాయికి మళ్లించినప్పటికీ, ఇది తెలంగాణలోని స్థానిక సమస్యల నుంచి దృష్టిని మరల్చిందనే విమర్శలు వచ్చాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించని ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గులాబీ పార్టీ రాజకీయ ఆధిపత్యం క్షీణించింది. 2023 ఎన్నికల ఓటమి తర్వాత, బీఆర్ఎస్‌లో అస్థిరత మరింత పెరిగింది. పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. ఇది పార్టీ బలాన్ని మరింత దెబ్బతీసింది. అంతేకాక, కేసీఆర్ కూతురు కవిత ఆధితప్యం కోసం పార్టీ విధానాలను తప్పు పట్టడం అగ్గి రాజేసింది. చివరకు హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా చేసిన ఆరోపణలు పార్టీ నుంచి సస్పెండ్ చేసే వరకు వెళ్లాయి. కవిత, ఒకప్పుడు పార్టీలో ముఖ్యమైన నాయకురాలిగా ఉండేది. ఇప్పుడు ఆమె దూరం కావడం, ఒకవైపు కుటుంబంలోని అంతర్గత సమస్యలను సూచిస్తుండగా, మరోవైపు పార్టీలో నాయకత్వ సంక్షోభాన్ని స్పష్టం చేస్తోంది. ఈ పరిణామాలు ఆఖ యొక్క భవిష్యత్తుపై ఆందోళనలను పెంచాయి. దీంతో క్యాడర్‌లో కూడా కలవరం మొదలయ్యాయి. అధిష్టానంపై అనేక అనుమానాలు, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.

# కవిత ఒంటరి



హైదరాబాద్, సెప్టెంబర్ 5, భారత రాష్ట్ర సమితి చరిత్రలో మహిళా నాయకులు ఎప్పుడు కూడా ఇంత ఐక్యంగా లేరు. నా మీద సస్పెన్షన్ తర్వాత మహిళా నేతలు అందరూ కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సంతోషం. ఇదే నేను కోరుకుంటున్నది. అధ్యక్షుడికి.. కింది స్థాయి కార్యకర్తకు యాక్సిస్ ఉండాలని భావిస్తున్నాను. ఇప్పటికైనా మహిళా నేతలను గుర్తించారు" ఇవీ బుధవారం నాటి విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు.. నిన్నటి విలేకరుల సమావేశంలో ఒంటరిగానే కవిత మాట్లాడారు. యాదృచ్ఛికంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాలను గులాబీ పార్టీ విజయవంతంగా చేపడుతోంది. గురువారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గతంలో జాగృతిలో పనిచేసిన వారంతా కవితకు వ్యతిరేకంగా మాట్లాడారు. మేడే రాజీవ్ సాగర్, రాజారామ్ యాదవ్, ప్రశాంత్ వంటి వారు తీవ్ర స్వరంతో కవితను విమర్శించారు. వీరంతా కూడా తెలంగాణ జాగృతిలో కీలకంగా పనిచేశారు. గడచిన 18 సంవత్సరాలుగా వీరంతా కూడా కవిత వెన్నంటే ఉన్నారు. ఎప్పుడైతే కవిత భారత రాష్ట్ర సమితిలో ఉన్న కీలక నాయకుల మీద ఆరోపణలు చేయడం.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఒక్కసారిగా వీరంతా విలేకరుల సమావేశం ద్వారా అసలు విషయాలను బయటపెట్టారు.. తామంతా గులాబీ పార్టీలోనే ఉంటామని.. కెసిఆర్ తోనే కొనసాగుతామని.. కారు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. దీనికి తోడు కవిత చేసిన వ్యాఖ్యలను ప్రముఖంగా ప్రస్తావించారు."ఇన్ని రోజులపాటు మేము మీతో పాటు ప్రయాణం చేశాం. ఎన్నడైనా మీరు మా గురించి అడిగారా.. మా గురించి పట్టించుకున్నారా.. మేము ఏం తిన్నాం.. ఎలా ఉన్నాం.. అని అడిగారా లేదు కదా.. అలాంటప్పుడు మిమ్మల్ని కల్వకుంట్ల తారకరామారావు ఎందుకు అడగాలి.. మీ గురించి ఎందుకు పట్టించుకోవాలని" జాగృతి నేతలు ప్రశ్నించారు. కవిత చేసిన వ్యాఖ్యలతో ఒక రకంగా భారత రాష్ట్ర సమితి రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్నది. సోషల్ మీడియాలో కాంగ్రెస్, బిజెపి నాయకులు గులాబీ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కవితకు సంఘీభావంగా మాట్లాడుతున్నారు. దీంతో గులాబీ పార్టీ పెద్దలు రంగంలోకి దిగి కవితకు అండగా ఉన్న వారందరినీ కూడా బయటకు పిలిపించి మాట్లాడించారు. ఆమెకు వ్యతిరేక స్వరం వినిపించేలా చేశారు. మొత్తంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఇటీవల జాగృతికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని కవిత ఎంపిక చేసిన క్రమంలో.. వీరందరికీ కూడా స్థానం లభించలేదు.

# కారు పార్టీని ఇబ్బందుల్లో పెట్టిన కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 5, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కవిత రేపు పార్టీకి, ఎమ్మెల్సీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కల్వకుంట్ల కవిత కారు పార్టీని రాజకీయంగా పూర్తిగా ఇబ్బందుల్లోకి నెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిలో హరీశ్ రావు, సంతోష్ రావు ప్రమేయం ఉందని, తన తండ్రి నిర్దోషి అని చెప్పేందుకు కవిత ప్రయత్నం చేశారు. అయితే కల్వకుంట్ల కవిత కేసీఆర్ పై నెగిటివ్ కామెంట్స్ చేయకపోయినా ఆయనకే సూటిగా ఈ విమర్శలు తాకే అవకాశముంది. అది చిన్న పిల్లవాడికైనా అర్థమవుతుంది. కేసీఆర్ ప్రమేయం లేకుండా హరీశ్ రావు, సంతోష్ రావులు అవినీతికి పాల్పడి, వేల కోట్లు సంపాదించుకున్నారని, అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటే నమ్మేవారు ఎవరూ లేరు. ఎందుకంటే గతపదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కు తెలియకుండా ఏమీ జరగదన్న విషయం అందరికీ తెలుసు. కల్వకుంట్ల కవిత మాత్రం తన తండ్రి మంచోడని, వాళ్లిద్దరే విలన్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేసి కేసీఆర్ ను కూడా ఈ వివాదంలోకి లాగేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బందుల్లోకి పడేస్తాయనే చెప్పాలి. పార్టీ నేతగా మాత్రమే కాదు.. కేసీఆర్ కుమార్తెగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు జనంలోకి నేరుగా వెళతాయి. అసెంబ్లీ సమావేశాల్లో హరీశ్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు చేసిన ప్రయత్నాన్ని కవిత దానిపై నీళ్లు కుమ్మరించినట్లయింది. ఇప్పుడు తెలంగాణ సమాజం కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఖచ్చితంగా నమ్ముతుంది. అది కేసీఆర్ చేశారా? హరీశ్ రావు చేశారా. సంతోష్ రావు చేశారా? అన్నది పక్కన పెట్టి బీఆర్ఎస్ చేసిందన్నది మాత్రం అందరికీ అర్థమయింది. అందువల్లనే కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇన్నాళ్లూ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు రాజకీయపరమైనవిగా జనానికి చెప్పుకునే ఛాన్స్ ఇప్పుడు కారు పార్టీ కోల్పోయిందనే చెప్పాలి. కవిత తన వ్యక్తిగత కక్షలతో పార్టీని రాజకీయ ఇబ్బందుల్లోకి నెట్టిందనే చెప్పాలి. కవిత ఏం ఆశించి... ఎందుకు ఆగ్రహించి ఈ విమర్శలు చేసినా ఏతావాతా నష్టపోయేది పార్టీ మాత్రమే. అది అందరికీ తెలుసు. కవితపై ఒకవేళ పార్టీ చర్య తీసుకున్నప్పటికీ అప్పటికే జరగాల్సి నష్టం పార్టీకి దారుణంగా జరిగిపోయింది. గత కొన్నాళ్లుగా కవిత చేస్తున్న వ్యాఖ్యలు పార్టీని ఇబ్బందిపెడుతున్న కాళేశ్వరం పై చేసిన కామెంట్స్ తో ఇక కోలుకోలేని దెబ్బతీసిందని గులాబీ పార్టీ కార్యకర్తలే వాపోతున్నారు. కవిత వరసగా తన కుటంబ సభ్యులను, కేసీఆర్ చుట్టూ ఉన్న వారిని టార్గెట్ చేయడంతో ఆ అపప్రధ పెద్దాయనకు కూడా చుట్టుకుని పార్టీకి భవిష్యత్ లేకుండా కవిత చేస్తున్నారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినపడుతుంది. . కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ వేటు వేయడం అంటే బహిష్కరణ కాదు. పార్టీ నుంచి పూర్తిగా బయటకు పంపలేదు. తిరిగి కల్వకుంట్ల కవిత నేతలతో సయోధ్య కుదుర్చుకుని పార్టీలోకి వస్తానంటే తీసుకునేందుకు వీలుగా కవితపై సస్పెన్షన్ వేటు వేశారు. గతంలో టీఆర్ఎస్ గా ఉన్నప్పుడు, బీఆర్ఎస్ గా మారిన తర్వాత సస్పెన్షన్ అనే మాట వినిపించలేదు. అందరినీ బహిష్కరించడమే. ఆలె నరేందర్, విజయశాంతి, ఈటల రాజేందర్ వరకూ అందరూ బహిష్కరణకు గురయిన వారే. అయితే పేగు బంధం కవితపై బహిష్కరణ వేటు పడకుండా సస్పెన్షన్ వేటుతోనే సరిపెట్టింది. అంటే కల్వకుంట్ల కవిత మళ్లీ కారు పార్టీలోకి రారన్న గ్యారంటీ అంటూ ఏమీ లేదు. తాత్కాలికంగా పార్టీలో తలెత్తుతున్న సంక్షోభాన్ని రూపుమాపడానికే కల్వకుంట్ల కవితప సస్పెన్షన్ తో సరిపెట్టారన్న కామెంట్స్ అన్ని పార్టీల నుంచి వినిపిస్తున్నయి.

# రుద్రారం గణేష్ గడ్డ బ్రహ్మోత్సవాలు

## నూతన చైర్మన్ ఎన్నిక?

## జాతరకు ఏర్పాట్లు పూర్తి

పటాన్ చెరుసంగారెడ్డి జిల్లా పటన్ చెరు రుద్రారం గణేష్ దేవస్థానంలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయంలో కొత్తగా ముగ్గురు ధర్మకర్తలను ఎన్నుకుని, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా, హరి ప్రసాద్ రెడ్డిని ఏకగ్రీవంగా కొత్త చైర్మన్గా ఎన్నుకున్నారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నూతనంగా ఎన్నికైన చైర్మన్ ని, అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లావణ్య మాట్లాడుతూ, ఆరో తారీకున జరగనున్న జాతర బ్రహ్మోత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా, స్వామివారికి ప్రతిరోజూ అభిషేకం, పల్లకి సేవలు నిర్వహిస్తున్నారని చెప్పారు. జాతర రోజున ఉదయం స్వామివారికి అభిషేకం, హోమాలు, పల్లకి సేవ, లడ్డు వేలం పాట, మరియు ముఖ్యంగా రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆమె వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, ధర్మకర్తల మండలి సభ్యులు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న, గోపాల్, మధువరెడ్డి, లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

# సామాజిక తెలంగాణ సాధ్యమా

హైదరాబాద్, సెప్టెంబర్ 5, తెలంగాణ రాజకీయాల్లో గత పాతికేళ్లలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొన్ని రాజకీయ పరిణామాలు సరికొత్త శకానికి తెరలేపగా, మరికొన్ని టీ కప్పులో తుపాను మాదిరి సమసిపోయాయి. పాతికేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పార్టీ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. అదే మాదిరిగా ఇప్పుడు ఆయన కుమార్తె కవిత, తండ్రి స్థాపించిన భారతీయ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చి, ఆయన మార్గంలోనే నడుస్తూ కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తారా అనే చర్చ మొదలైంది. కేసీఆర్ ప్రస్థానం ఉద్యమపరంగా, రాజకీయపరంగా ఒక చరిత్ర సృష్టించింది. అదే రీతిలో కల్వకుంట్ల కవిత ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో ఎలా ఉండనుందనే చర్చ నడుస్తోంది. వీరిద్దరి రాజీనామాల పర్యవసానికి దారితీసిన పరిస్థితులపై ఈ కథనం విశ్లేషిస్తుంది.2001 వరకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలుగుదేశం పార్టీలో ఒక సాధారణ నేతగా మాత్రమే గుర్తింపు పొందారు. అయితే తన రాజకీయ సామర్థ్యంతో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ వంటి పదవులను అలంకరించారు. పార్టీలో తనకు తగిన గుర్తింపు లభించలేదన్న భావన, మంత్రి పదవి ఇవ్వలేదన్న ఆగ్రహంతోనే కేసీఆర్ టీడీపీ సభ్యత్వానికి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారని కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతారు. మరికొందరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పదవులను త్యాగం చేశారని అంటారు. ఏది ఏమైనప్పటికీ, టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి, 2001లో కేసీఆర్ తెలంగాణ సాధనే తన లక్ష్యమని ప్రకటిస్తూ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. అప్పటి నుంచి ఆయన ఉద్యమ కార్యాచరణలో, ఎన్నికల రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తూ 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఆ తర్వాత 2014 నుంచి 2023 వరకు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించారు. ఇలా ఆనాడు కేసీఆర్ టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చవి చూసినా తెలంగాణ రాజకీయాల్లో తనదైన చరిత్రను లిఖించుకున్నారు.అమెరికాలో ఉన్న కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2006లో తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టారు. అదే ఏడాది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అనే లక్ష్యంతో తెలంగాణ జాగృతి అనే సంస్థను స్థాపించారు. బతుకమ్మ పండుగను తెలంగాణ ఉద్యమంలో భాగంగా చేయడంలో ఆమె కృషి చేశారు. 2006 నుంచి తెలంగాణ వచ్చే వరకు అంటే 2014 వరకూ అనేక ఉద్యమ కార్యాచరణలలో ఆమె భాగస్వామిగా ఉన్నారు. 2014లో నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఉంటూనే ఇటీవలే పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు.పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, పార్టీ లైన్‌కు భిన్నంగా తెలంగాణ జాగృతి పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం వంటివి ఆమె చేశారు. అయితే పార్టీ సీనియర్ లీడర్ హరీశ్ రావు, మరో కీలక నేత సంతోష్ రావు తనపై కుట్రలు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతికి వారే కారకులని

సంచలన ఆరోపణలు చేశారు. దీంతో పార్టీ అధ్యక్షుడు, తండ్రి అయిన కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఆమె తన పదవులకు రాజీనామా చేశారు. ఇక తన కార్యాచరణ తనది అని ఆమె మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.ఆనాడు కేసీఆర్ రాజీనామా వ్యవహారం, ఈనాడు కవిత రాజీనామా వ్యవహారం చూస్తే, ఇద్దరూ మరో కొత్త రాజకీయానికి తెరలేపేందుకే అన్న పోలిక స్పష్టంగా తెలుస్తోంది. ఆనాడు కేసీఆర్ టీడీపీలో అవమానాలు భరించలేక, పార్టీలో గుర్తింపు లభించకపోవడం, మంత్రి పదవిని ఇవ్వకపోవడం వంటి కారణాల వల్ల టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసినట్టు చెబుతారు. కవిత కూడా అదే రీతిలో పార్టీలో అంతర్గత సంక్షోభం, నాయకత్వంపై ఆగ్రహంతోను, తనకు సరైన గుర్తింపు ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నారన్న కారణాల వల్లే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడం జరిగిందని తెలుస్తోంది.అయితే ఆనాడు కేసీఆర్‌కు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అనే ఒక స్పష్టమైన లక్ష్యం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన రాజీనామా నిర్ణయం తీసుకోవడం వల్ల కొత్త పార్టీ పెట్టి లక్ష్యాన్ని సాధించగలిగారు. కవిత తన భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టత ఇవ్వకపోయినా, 'సామాజిక తెలంగాణ' అనే లక్ష్యం పెట్టుకుని పని చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. తన తండ్రి మాదిరిగానే పార్టీని స్థాపించి, ఆ పార్టీ ద్వారా సామాజిక తెలంగాణ అంటే అన్ని వర్గాల వారికి సమాన వాటా అనే నినాదంతో ముఖ్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునేలా కార్యాచరణ ఉంటుందని తెలుస్తోంది. అయితే తండ్రి బాటలో నడిచి ఆమె సక్సెస్ అవుతారా, ప్రజలు కవిత రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా నిలుస్తారా లేదా అన్నది మాత్రం వేచి చూడాలి.

## కల్వకుంట్ల పాయె...దేవనపల్లి వచ్చె

హైదరాబాద్, సెప్టెంబర్ 5, మారిన కవిత ఇంటిపేరు! రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. బీఆర్ఎస్‌కు కొరకరాని కొయ్యగా మారిన కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత, సొంత పార్టీ శ్రేణులకు టార్గెట్ అయ్యారు. రాజకీయ ప్రత్యర్థుల అస్త్రాలను అందిస్తూ, పార్టీని బద్నాం చేస్తోందని కవితపై బీఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల నాడు కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. ఆ మరుసటి రోజు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి ఆమె రాజీనామా చేశారు. దీంతో ఆమెకు బీఆర్ఎస్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఇదే సందర్భంలో కల్వకుట్ల కవిత ఇంటి పేరును కూడా బీఆర్ఎస్ మార్చేసింది. దేవనపల్లి కవిత అని ఆమెను పిలవడం ఆసక్తికర పరిణామం. కవిత భర్త అనిల్‌కుమార్ ఇంటిపేరు దేవనపల్లి. ఇంతకాలం కవిత తన పుట్టింటి ద్వారా సంక్రమించిన ఇంటిపేరుతోనే రాజకీయంగా పాపులర్ అయ్యారు. అయితే కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కాస్త, రాజకీయ రంగు పులుము కోవడంతో అటు వైపు నుంచి కూడా అదే రేంజ్‌లో ఎదురు దాడికి దిగుతున్నారు. అందుకే కవితకు కల్వకుంట్ల ఇంటి పేరుకు సంబంధం లేదని ప్రచారం మొదలు పెట్టారు. ఇకపై మెట్టినింటి ఇంటిపేరుతోనే రాజకీయంగా ఏదైనా చూసుకోవాలని బీఆర్ఎస్ అభిప్రాయం. వైఎస్ జగన్‌తో రాజకీయంగా విభేదించిన షర్మిల విషయంలోనూ వైసీపీ ఇదే స్టాండ్ తీసుకున్న సంగతి తెలిసిందే. షర్మిల భర్త అనిల్‌కుమార్ ఇంటి పేరు మొరుసుపల్లి. అయితే షర్మిల మాత్రం తన తండ్రి వైఎస్సార్ పేరు ప్రతిష్టలను వాడుకుంటున్నారు. షర్మిల రాజకీయ అడుగులు తమ నాయకుడు జగన్‌కు నష్టం తెస్తుండడంతో ఆమెతో వైఎస్సార్ కుటుంబానికి సంబంధం లేదని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అంటున్న మాట. అందుకే ఆమె వైఎస్ షర్మిల కాదు?మొరుసుపల్లి అని వైసీపీ శ్రేణులు చెప్పడం.బీఆర్ఎస్ కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత తన ట్విట్టర్ హ్యాండిల్ లో కూడా ఆ మార్పులు చేశారు. ఇంతకు ముందు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అని పెట్టుకున్న కవిత ఇప్పుడు వాటిని తీసేశారు. కేవలం మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అని పెట్టుకున్నారు. అదే విధంగా ట్విట్టర్ అకౌంట్ లో బీఆర్ఎస్ లోగోను కూడా తీసేశారు. ఎడుమ వైపు ఉన్న కారు గుర్తును తొలగించారు కల్వకుంట్ల కవిత. మూడు రోజులు క్రితం కవిత మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. వ్యాఖ్యలు చేసిన అనంతరం బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకోవడం.. మళ్లీ కవిత కొత్త విషయాలు చెప్పడం అన్నీ రెండు రోజుల గ్యాప్ ల్లోనే అయిపోయాయి. ముందుగా కేసీఆర్ బద్నాం కావడానికి కారణం ఇద్దరు, ముగ్గురే కారణం అని చెప్పింది.. 'హరీష్ రావు, సంతోష్ రావు, మెగా కృష్ణా రెడ్డి వల్లే కేసీఆర్ ఇన్ని మాటలు పడుతున్నారు. నా మీద కూడా అనేక ఆరోపణలు చేశారు. కానీ నేను వాటిని తట్టుకుని నిలబడ్డాను. హరీష్ రావు, సంతోష్ లు అవినీతి అనకొండలు. కేసీఆర్ చుట్టూ అవినీతి అనకొండలు చేరి మరకలంటిస్తున్నారు' అని ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నంత పనే చేసిందిగా.. ఇద్దరి ఇరిగేషన్ అధికారుల వద్ద వందల కోట్లు దొరికాయని కూడా కవిత ఆరోపణలు చేశారు. 'అధికారుల వెనుక ఎవరున్నారో దర్యాప్తు చేయండి.. కాళేశ్వరం అవినీతిలో హరీష్ రావు పాత్ర లేదా..? అందుకే హరీష్ ను ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు.. వాళ్ల స్వార్థం కోసమే అవనీతికి పాల్పడ్డారు' అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై సీబీఐ కేసులదాకావచ్చాకపార్టీఉంటే ఎంత, పోతే ఎంత? అని కూడా మాట్లాడారు. ఇప్పుడు అన్నట్టుగానే బీఆర్ఎస్ పేరు, లోగోను ట్విట్టర్ నుంచి తీసేశారు

## యూరియా కోసం కొట్టుకున్న మహిళా రైతులు

మహబూబాబాద్,మహిళలు ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం పంచాయతీ పెట్టుకోవడం....జుట్లు జట్లు పట్టుకొని కొట్టుకోవడం చూసాం కానీ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో యూరియా బస్తాల కోసం 2 మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని పొట్టు..పొట్టుగా కొట్టుకున్నారు. ప్రధాన రహదారిపై పొర్లాడుతూ కొట్టుకోవడం అందర్నీ విస్మయపరిచింది. చుట్టుపక్కల వారు ఆపుతున్నా ఆగకుండా కొట్టుకున్నారు. చివరకు ఇద్దరు వ్యక్తులు ధైర్యం చేసి ఆ ఇద్దరు మహిళలను బలవంతంగా ఆపారు. మహబూబాబాద్ పట్టణం లోని వివేకానంద సెంటర్ లో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ముందు మహిళలు , పురుషులు ఆధార్ కార్డు జిరాక్స్ లు పట్టు కొని పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఒకరికొకరు నెట్టుకోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సమయంలోనే ఇద్దరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నారు. ఈ దృశ్యాలు వాట్సప్ లో వైరల్ గా మారాయి.

## ఆందోళనలో రైతులు..

వరంగల్, సెప్టెంబర్ 5, యూరియా కోసం రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. యూరియా కోసం గంటల తరబడి లైన్ లో వేచివున్న రైతులకు యూరియా లేదని చెప్పడంతో కోపోద్రిక్తులయ్యారు. ఆగ్రహంతో ఎరువులు అమ్మే షాపుపై దాడి చేశారు. రాళ్ల వర్షం కురిపించారు. అంతేకాకుండా ఆ షాపు గోదాంలో ఉంచిన యూరియా బస్తాలను ఎత్తుకెళ్లారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రోమోర్ షాపు ముందు యూరియా కోసం సుమారు 4 వందల మంది ఉదయం నుంచి వేచి చూస్తున్నారు. తమ వంతు ఎప్పుడు వస్తుందా అని ఆశగా నిద్రాహారాలు మానేసి షాపు ఎదుటే నిలబడి ఉన్నారు. అయితే సాయంత్రానికి యూరయా అయిపోయిందని గ్రోమోర్ షాపు యజమాని మూసేసి వెళ్లిపోయాడు. ఉదయం నుంచి కాళ్లు వాచిపోయేలా నిలబడి ఉన్న రైతులు ఆ మాట విన్నాక ఆగ్రహంతో ఊగిపోయారు. ఎరువులు లేవని చెప్పడం ఏంటని నిలదీశారు. కోపాన్ని పట్టలేని రైతులు కొందరు షాపుపై రాళ్ల దాడి చేశారు. షాపు ఎదుట ఉన్న చెక్కలకు నిప్పు పెట్టారు. ఇన్ని చేసిన ఆగ్రహం చల్లారని రైతులు షాపునకు అనుబంధంగా ఉన్న గోదాంపై దాడి చేశారు. అందులో ఉన్న ఎరువుల బస్తాలు మోసుకెళ్లారు. పరిస్థితి చేయిదాటిపోయిందని గ్రహించిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు రంగప్రవేశం చేశారు. గోదాం నుంచి ఎరువులు ఎత్తుకెళ్లిపోతున్న రైతులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటు రైతులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు సీరియస్ యాక్షన్‌కు దిగారు. ఉద్రిక్తతను తగ్గించేందుకు కొందు పోలీసులు రైతులతో మాట్లాడి వారిని శాంతింపజేయడంతో వివాదం ముగిసింది. భాగంగా గోదాంలో ఉన్న యూరియా పంపిణీ చేస్తామని రైతులకు పోలీసులు హామీ ఇచ్చారు. దీంతో అప్పటికప్పుడు రైతులను క్యూలో నిలబెట్టి ఒక్కోరైతుకు ఒక్కో బస్తా పంపిణీ చేశారు. యూరియా కొరతపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు. యూరియా కొరతపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. యూరియా పంపిణీపై రాష్ట్రంలో అసత్య ప్రచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. 'రైతులు చాలా సేపు లైన్ లో నిలబడి అలిసిపోతున్నారు.. అసలు యూరియానే లేదని చెబుతున్నారు. రాష్ట్రంలో యూరియా సరిపడా అందుబాటులో ఉంది. అయితే అందరూ ఒకే దగ్గర ఉండేసరికి లైన్ పెద్దగా ఉంటుంది. క్యూలో చివర ఉన్న వాడికి యూరియా పంపిణీ చేయాలంటే 8 గంటల సమయం పడుతుంది. ఆ 8 గంటలు లైన్ లో నిలబడలేక సహనం లేక ధర్నాలకు దిగుతున్నారు. యూరియా కేంద్రం వద్ద ఉన్న రైతులను కొంత మంది కావాలనే తీసుకెళ్లి, రోడ్డుపై కూర్చోపెడుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## సీబీఐ కేసు తేలేనా...

### బీజేపీ కోర్టులోకి బంతిని నెట్టిన రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 5, ఇటీవల కాలంలో రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు విస్తృతంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ద్వారా విచారణ చేపట్టి, ఆ కమిషన్ నివేదికపై అసెంబ్లీలోనూ చర్చ జరపడమే.చర్చ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలు, అవినీతి ఆరోపణలు, జరి గిన అవకతవకలను బయటపెట్టేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కానీ దర్యాప్తు చేపట్టే సీబీఐపైనే పెదవి విరుపులు కనిపిస్తున్నాయి. గత కొన్ని ఏళ్లుగా సీబీఐ చేపట్టిన కేసులు, శిక్షా రేటు, నేర నిరూపణ వంటి అంశాలు ఈ నిర్లిప్తతకు కారణం అవుతున్నాయి.సీబీఐ పనితీరు రోజురోజుకీ నిరాశాజనకంగా ఉంటోందనే వాదన వినిపిస్తోంది. అవినీతి కట్టడికి ప్రతి రాష్ట్రంలో ఏసీబీ ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండాలనే ఉద్దేశంతో సంక్లిష్టమైన, హైప్రొఫైల్ కేసుల్ని సీబీఐకి అప్పగిస్తూ వస్తున్నారు. కానీ గత రెండు దశాబ్దాలుగా కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా సీబీఐకి మాత్రం చెడ్డపేరు వస్తున్నది. సీబీఐ గణాంకాలు పరిశీలిస్తే ఆ సంస్థ ఛేదించిన కేసుల కంటే, పెండింగ్ కేసులే అధికంగా ఉన్నాయని స్పష్టమవుతున్నది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న 7,072 అవినీతి కేసుల విచారణ వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా ఉన్నాయని సెంట్రల్ విజి లెన్స్ కమిషన్(సీవీసీ) తాజా వార్షిక నివేదిక తెలిపింది. డిసెంబర్ 31, 2024 నాటికి మొ త్తం కేసుల్లో 1,506 కేసులు మూడు సంవత్సరాల కంటే తక్కువ కాలం, 791 కేసులు మూడు నుంచి ఐదు ఏళ్ల మధ్య, 2,115 కేసు లు ఐదు నుంచి 10 ఏళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.2,281 అవినీతి కేసు లు 10 నుంచి 20 ఏళ్లుగా, 379 కేసులు 20 ఏళ్ల కంటే ఎక్కువ కాలం విచారణ పెండింగ్‌లో ఉన్నాయని యాంటీ కరప్షన్ వాచ్ డాగ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం సీబీఐ, నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్లు వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నా యి. వీటిలో 606 అప్పీళ్లు 20 ఏళ్లకు పైగా, 1,227 అప్పీళ్లు 15 నుంచి 20 ఏళ్లు, 2,989 అప్పీళ్లు 10 నుంచి 15 ఏళ్లు, 4,059 అప్పీళ్లు ఐదు నుంచి 10 ఏళ్లు, 1,778 అప్పీళ్లు రెండు నుంచి ఐదు ఏళ్లు, 2,441 అప్పీళ్లు రెండేళ్ల లోపు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. 2024లో 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి.వీటిలో 392 కేసుల్లో దోషులు, 154 కేసుల్లో నిర్దోషులుగా తేలారు. 21 కేసులను డిస్‌ఛార్జ్ చేయగా, 77 కేసులను ఇతర కారణాలతో కొట్టివేసినట్టు తెలిపింది. 2024 చివరి నాటికి, అవినీతియేతర కేసులు సహా 11,384 కోర్టు కేసులు వివిధ కోర్టులలో విచారణలో పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేసింది. 2024లో సీబీఐ 807 కేసులు నమోదు చేసిందని, వాటిలో 674 సాధారణ కేసులు కాగా, 133 ప్రాథమిక విచార ణలు ఉన్నాయని సీవీసీ నివేదిక పేర్కొంది.807 కేసుల్లో 111 కేసులు న్యాయస్థానాల ఆదేశాల మేరకు, 61 కేసులు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చి న సూచనల ఆధారంగా విచారణ చేపట్టినట్టు తెలిపింది. 2024లో 1,005 కేసుల్లో సీబీఐ దర్యాప్తు పూర్తి చేయగా ఏడాది చివరినాటికి మొత్తం 832 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. డిసెంబర్ 31, 2024 నాటికి సీబీఐ నమోదు చేసిన మొ త్తం 529 అవినీతి కేసులు దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 56 కేసులు ఐదేళ్లకు పైగా, 60 కేసులు మూడేళ్లకుపైగా, 64 కేసు లు రెండేళ్లకుపైగా, 64 కేసులు మూడేళ్లకుపైగా, 108 కేసులు ఏడాది నుంచి రెండేళ్ల లోపు, 241 కేసులు ఏడాది కంటే తక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి.

## రెండు ఆర్వోబీలు...

మెదక్, సెప్టెంబర్ 5, తెలంగాణలో చాలా వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేక ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రాంతాల్లో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయ్యాయి. మరికొన్ని చోట్ల ఆ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. తాజాగా మెదక్ ఎంపీ.. చేగుంట ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏళ్లుగా చేగుంట పరిసర ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చివరికి ఆరంభం కానుంది. గురువారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రతి రోజూ రైల్వే గేట్ మూసేయడంతో ప్రజలు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాలకు వెళ్లే పిల్లలు, ఉద్యోగానికి వెళ్లే కార్మికులు, అత్యవసర పనులతో బయటకు బయలుదేరిన సాధారణ ప్రజలు గడచిన దశాబ్దాలుగా తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం ముందుకొచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేకంగా నిధులు కేటాయించడం వల్లే ఈ ప్రాజెక్ట్ సాధ్యమైంది అని అన్నారు.2016లో కేంద్రం సగం నిధులు మంజూరు చేసినా.. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని ఆయన గుర్తు చేశారు. తాజాగా కేంద్రం పూర్తి నిధులు కేటాయించడం వల్ల ప్రజల కల నిజమవుతోందని వివరించారు. "నేను ఎంపీగా ఢిల్లీలో కూర్చొని ఉండే వ్యక్తిని కాను. గెలిచినప్పటి నుంచి నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు వింటూ పరిష్కారానికి కృషి చేస్తున్నాను" అని అన్నారు. అలాగే.. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా కాంట్రాక్టర్ వేగంగా పని చేయాలని సూచించారు. అవసరమైతే రెవెన్యూ, పోలీస్ శాఖల సహకారం తీసుకోవాలని అన్నారుప్రజల కోరిక మేరకు చిన్న శంకరంపేట, మసాయిపేట ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం దేవగిరి ఎక్స్‌ప్రెస్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లను చేగుంట వద్ద ఆపాలని రైల్వే అధికారులను కోరారు. రైల్వే డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. రోజూ దాదాపు లక్షా ఇరవై వేల మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డు ఓవర్ బ్రిడ్జి పూర్తయితే వారికి మంచి భద్రత, సమయపాలన కలుగుతుందని చెప్పారు. త్వరలో వడియారం రైల్వే స్టేషన్‌లో కొత్త ప్లాట్‌ఫారమ్, రిజర్వేషన్ కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు

## అధికారులలో కాళేశ్వరం టెన్షన్..

హైదరాబాద్, సెప్టెంబర్ 5, ఆ అధికారులకు కొత్త టెన్షన్ పట్టుకుందా? గండం గట్టెక్కాంరా.. దేవుడా అని ఊపిరి పీల్చుకుంటున్న టైంలో? పిడుగు పడ్డట్టయిందా? మళ్ళీ క్వశ్చన్ టైం వచ్చేసిందంటూ టెన్షన్ పడుతున్నారా? చివరికి కొందరు రిటైర్డ్ ఐఏఎస్‌లకు కూడా మనశ్శాంతి లేకుండా పోయిందా? ఎవరా ఆఫీసర్స్? ఎందుకు వాళ్ళలో టెన్షన్ పెరుగుతోంది? తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సంచలన నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. అదే ఇప్పుడు స్టేట్‌లోని పలువురు సీనియర్ ఐఏఎస్‌లను టెన్షన్ పెడుతోందట. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను అసెంబ్లీలో పెట్టింది ప్రభుత్వం. దాని మీద సుదీర్ఘ చర్చ జరిగాక సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది సర్కార్. ఆ నిర్ణయమే ఐఏఎస్‌లను షేక్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కుంగుబాటుపై విచారణ కోసం కమిషన్‌ను నియమించగా? 15 నెలల తర్వాత 665 పేజీల నివేదిక అందజేసింది. ఆ నివేదికలో మాజీ సీఎస్ ఎస్కే జోషి, అప్పటి సీఎం సెక్రటరీ స్మితా సభర్వాల్ పని తీరును తప్పు పట్టింది కమిషన్. సుమారు పది మంది ఐఏఎస్ లను విచారించి ఇద్దరినే తప్పుపట్టింది. అందర్నీ క్రాస్ ఎగ్జామిన్ చేసి ఫైనల్‌గా ఆ నిర్ణయం తీసుకుంది కమిషన్. అంతకు ముందు ప్రాజెక్టులో పని చేసిన వివిధ స్థాయిల్లోని ఇంజనీర్లను కూడా ప్రశ్నించింది. మాజీ ఈఎన్‌సీలు సి.మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, ఈఎన్‌సీ బి.హరిరామ్‌లను, ఆ తర్వాత సీఎంవో మాజీ కార్యదర్శి స్మితా సభర్వాల్, మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శులు ఎస్‌కే జోషి, సోమేశ్‌కుమార్, ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావులను కూడా సాక్షులుగా పిలిచి విచారించింది. అంతా ఒక ఎత్తయితే? ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించడంతో? గతంలో ఊపిరి తీసుకున్న అధికారుల్లో కూడా భయం పట్టుకున్నట్టు తెలుస్తోంది. కమిషన్ పిలిచి ప్రశ్నించడానికి, సీబీఐ దర్యాప్తునకు చాలా తేడా ఉంటుంది. ఒక్కసారి ఆ దర్యాప్తు సంస్థ అడుగుపెడితే? బాగా లోతుల్లోకి వెళ్తుంది. అది ఎట్నుంచి ఎటు తిరుగుతుందో తెలియదు. అందుకే గతంలో? ఈ ఇష్యూలో పేర్లు నలిగి, తర్వాత కమిషన్ రిపోర్ట్‌లో లేని అధికారుల్లో టెన్షన్ మొదలైనట్టు తెలుస్తోంది. గతంలో పీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా ఇబ్బందులు పడ్డామని భావిస్తున్న అధికారులు కూడా? ఇప్పుడు సిబిఐ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. తమకు ఏమీ తెలియదని, నాటి ప్రభుత్వ పెద్దలు చెబితేనే పనులు చేశామని, మూడేళ్ళ కిందటి విషయాలు మాకు గుర్తుకు లేవని కమిషన్‌కు సమాధానాలు చెప్పారట చాలా మంది అధికారులు. మరిప్పుడు సీబీఐ అధికారులు ఎంటరై వాళ్ళ స్టైల్‌లో ప్రశ్నలు సంధిస్తే? వీళ్ళేం సమాధానం చెబుతారోనన్న చర్చ జరుగుతోంది

## ఆదివారం రాజన్న ఆలయం మూసివేత

రాజన్న సిరిసిల్ల ,ఈనెల 7న సంభవించనున్న చంద్రగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ అర్చకులు అధికారులు తెలిపారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 11.25 గంటల నుంచి 8వ తేది సోమవారం తెల్లవారు జామున 3.45 గంటల వరకు ఆలయ మూసివేయనున్నట్లు అర్చకులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీస్వామి వారికి మహా నివేదన సమర్పించిన అనంతరం 11.30 గంటలకు ఆలయం మూసివేసి, గ్రహణ మోక్షం అనంతరం తెల్లవారుజామున 3.45 గంటలకు ఆలయ సంప్రోక్షణ ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతిస్తామని, ఈ రెండు రోజులపాటు భక్తుల ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటల 56 నిమిషాలకు ప్రారంభమై 1:26 నిమిషాల వరకు దాదాపు మూడున్నర గంటల పాటు రాహు గ్రస్త చంద్రగ్రహణం ఉంటుందని, శతభిష, పూర్వాభాద్ర నక్షత్రం, కుంభ రాశి వారు గ్రహణాన్ని చూడకూడదని గ్రహణ మోక్ష అనంతరం దానాలు నిర్వహించాలని, పిల్లలు వృద్ధులు, గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలని ఆలయ అర్చకులు తెలిపారు.

# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

విజయవాడ, సెప్టెంబర్ 5,అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్ఫయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా, ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్నవిషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్మకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పులు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

# ప్రైవేటీకరణం...

ఏలూరు, సెప్టెంబర్ 5,వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో రకమైన ఊహాగానాలు వస్తున్న వేళ.. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను.. నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అదే సమయంలో భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి ప్రైవేటీకరణ వ్యాఖ్యలు చేసే బాధ్యతారహిత పార్టీలకు చెందిన నేతలు.. ఇక నుంచైనా తమ ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.నష్టాల్లో నడుస్తున్న వైజాగ్ ఉక్కు పరిశ్రమను.. తిరిగి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు.. కేంద్రం కొన్ని కఠిన నిర్ణయాలను అమలు చేస్తోందని భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తారంటూ ఆరోపణలు చేసేవారు ఇప్పటికైనా అలాంటి మాటలు మాట్లాడొద్దని పేర్కొన్నారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన కేంద్రమంత్రి.. అది పరిశ్రమను కాపాడేందుకేనని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్‌ను కూడా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అంతా సహకరించాలని కోరారు.విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతల సాయంతో తిరిగి పరిశ్రమను లాభాల బాట పట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని కేంద్రమంత్రి వెల్లడించారు. సామాన్యుల జీవితాల్లో సమూల మార్పులు రానున్నాయని పేర్కొన్నారు. 4 శ్లాబులు ఉన్న జీఎస్టీని 2 శ్లాబ్‌లకు తీసుకురావడంతో రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కలగనుందని తెలిపారు. ఇక నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, నేషనల్ హైవేలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని శ్రీనివాసవర్మ వెల్లడించారు. ఎన్‌హెచ్-165 రహదారి విస్తరణకు రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైందని స్పష్టం చేశారు. అతి త్వరలోనే నరసాపురం - చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానున్నట్లు వివరించారు. ఇక నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక అన్ని గవర్నమెంట్ ఆఫీసులు ఒకే దగ్గర ఉండేలా కలెక్టరేట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు.విశాఖ స్టీల్ ఉద్యమం కొనసాగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని ఉద్యోగులతో పాటు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ అటువంటిదేమీ లేదని కూటమి నేతలు చెబుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరగదని తేల్చి చెప్పారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ లోని ప్రధాన విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిగిపోతోంది. ఇటువంటి తరుణంలో కార్మికులతోపాటు ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇటువంటి తరుణంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ట్రోల్ చేస్తున్నాయి.వాస్తవానికి ఎంపీ శ్రీ భరత్ కొంతమంది కార్మిక సంఘ నాయకుల విషయంపై మాట్లాడారు. తన వద్దకు వచ్చి ఒకలా మాట్లాడుతున్నారని.. బయటకు వెళ్లి తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. మాటలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది కార్మిక నాయకులకు నైతిక విలువలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ కాంట్రాక్టు పోస్టులను లక్షలకు లక్షలు అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆ నాయకులే కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాజువాక లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియా ప్రతినిధులను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కార్మిక నాయకులది రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజలే అలాంటి వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగదని కూటమినేతలు చెబుతున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం రూ.11 వేల కోట్లకు పైగా నిధులను సమకూర్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే ఆ ప్లాంట్ ఉత్పత్తి కోసమే ఈ నిధులను చెబుతుండగా.. అటువంటప్పుడు సొంత గనులు కేటాయించవచ్చు కదా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల 32 విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిపిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగదని.. కూటమి నేతలు మోసం చేస్తున్నారన్న విమర్శలు వైసీపీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే వైసిపి ముసుగులో కొంతమంది కార్మిక నేతలు మాట్లాడుతున్నారన్న అనుమానం టిడిపి నాయకుల్లో ఉంది. అందులో భాగంగానే ఎంపీ శ్రీ భరత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా

విజయవాడ, సెప్టెంబర్ 5, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే మరొకసారి విజయానికి దగ్గరగా వెళతామన్న నమ్మకంతో పార్టీ నేతలున్నారు.

# పిఠాపురం వాసులకు కానుకలే కానుకలు

కాకినాడ, సెప్టెంబర్ 5, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తన నియోజకవర్గం పిఠాపురంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక రోజు ముందుగానే ప్రత్యేకంగా జరిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న దాదాపు 2,000 మంది ఉపాధ్యాయులు , జూనియర్ కళాశాలల్లోని అధ్యాపకులకు ఆయన కానుకలు అందజేశారు. మహిళా ఉపాధ్యాయులకు చీరలు, పురుష ఉపాధ్యాయులకు ప్యాంటు-షర్టు బహుమతులుగా ఇచ్చారు. ఈ కానుకలను పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లోని విద్యాశాఖ కార్యాలయాల ద్వారా ఒక ప్రత్యేక బృందం గురువారం ఉదయం పంపిణీ చేసింది. అధ్యాపకులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఇటీవల శ్రావణ మాసం సందర్భంగా.. పది వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తన పుట్టింటి ఆడపడుచుల్లాగా చీర, రూపు, పసుపు, కుంకుమ ఇచ్చారు. మనస్ఫూర్తిగా పూజ చేసుకున్నాం అంటూ పలువురు మహిళలు సంతోషం వ్యక్తంచేశారు. అంతకు ముందు రాఖీ సందర్భంగా ఠాపురం నియోజకవర్గం పరిధిలోని వితంతువులకు, ఒంటరి మహిళలందరికీ సోదరుడిగా నేను ఉన్నాననే భరోసా కల్పిస్తూ కానుకలు పంపించారు. పిఠాపురంలో తల్లిదండ్రులు లేని వారి కోసం పవన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు తన వేతనాన్ని ఇస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం... మిగిలిన వేతనం వారి బాగోగుల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రతి నెలా ఇంటి వద్దనే అందిస్వితున్నారు. ఉపముఖ్యమంత్రిగా వచ్చే జీతం అంతా అనాథలకే వెచ్చిస్తున్నారు

# ఉత్తరాంధ్రపై కూటమి ఫోకస్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 5, చంద్రబాబు- పవన్ ఫోకస్ అక్కడే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. ఏపీలో టీడీపీ కూటమి నేతలు ఉత్తరాంధ్ర మీద పూర్తి ఫోకస్ పెట్టేశారు అందుకే వరుసగా పర్యటనకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకరి తరువాత ఒకరు ఉత్తరాంధ్రాకు వస్తూనే ఉన్నారు. చంద్రబాబు విషయమే తీసుకుంటే గత నెల 29న వచ్చి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న బాబు సెప్టెంబర్ 2న మరోసారి విశాఖ వచ్చి స్థానిక అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు తిరిగి ఈ నెల 5న ఆయన విశాఖ వస్తున్నారు. ఒక వారంలో మూడు సార్లు బాబు రావడం అంటే రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే గత నేల చివరిలో నాలుగు రోజుల పాటు విశాఖలో ఉన్నారు ఆయన జనసేన పార్టీ సమావేశాలను నిర్వహించారు బహిరంగ సభతో ఆయన విశాఖ జనాలను పలకరించారు. తిరిగి పవన్ కళ్యాణ్ ఈ నెల 5న విశాఖ వెళ్లారు ఆయన అల్లూరి జిల్లా అరకులోని గిరిన ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. ఆదివాసీల పండుగలో ఆయన పాల్గొంటారు అని అంటున్నారు. నారా లోకేష్ కూడా గత నెలలో మూడు రోజుల పాటు విశాఖలో ఉంటూ స్థానికంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన ఢిల్లీ పర్యటన తరువాత వచ్చే వారంలో విశాఖకు వస్తారని అంటున్నారు. కూటమిలోని ముగ్గురు అగ్ర నాయకులు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర మీద దృష్టి పెట్టడానికి కారణం ఈ ప్రాంతాన్ని తాము విస్మరించడం లేదని బలంగా చెప్పడానికే అని అంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. దానిని వైసీపీ కూడా హైలెట్ చేసింది. దాంతో 2019 ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బ తిన్నది. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని విశాఖ అని ప్రకటించింది కానీ అమలు చేయలేకపోయింది. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు రాజధాని అమరావతిగా ఉండడానికి సమ్మతి తెలిపినా తమ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని తీవ్రంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ అయితే లేదని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి చుట్టూనే కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఎక్కువగా తిరుగుతున్నాయని వైసీపీ విమర్శిస్తోంది. తాజాగా వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఈవెంట్లు అమరవతిలో పేమెంట్లు అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను కేవలం వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుశా ఇలాంటి విమర్శలు కూడా కూటమిని ఆలోచనల్లో పడవేసి ఉంటాయని అంటున్నారు అందుకే ఉత్తరాంధ్రాను తాము ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడానికి వరసగా పర్యటనలు చేయడమే కాకుండా ఎవరో ఒకరు తరచూ అధికారిక పర్యటనలతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాలలో ఉండేలా చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే మాటలు ప్రకటనలు ఎంత ఘనంగా ఉన్నా అభివృద్ధి కూడా అంతే గంభీరంగా సాగితేనే ఫలితం ఉంటుంది అని అంటున్నారు.

# వైసీపీ ఎమ్మెల్యేల్లో చీలిక...

ఒంగోలు, సెప్టెంబర్ 5,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విచిత్ర పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరు కావడం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని చెబుతున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చే ధైర్యం లేదని చంద్రబాబుకి సవాల్ చేస్తున్నారు. అసలు బుద్ధి జ్ఞానం ఉందా అంటూ చంద్రబాబు ప్రశ్నించిన జగన్ తీరులో మార్పు రావడం లేదు. ఆయుధం ఇవ్వండి యుద్ధం చేస్తా అన్నట్టు ఉంది జగన్మోహన్ రెడ్డి. అంతకుమించింది ఏంటంటే.. అధికార పార్టీపై పోరాటం చేసేందుకు.. అదే అధికార పార్టీకి అనుమతి కోరినట్టు ఉంది. అయితే ప్రస్తుతం జగన్ వైఖరి ఇంటా బయట చర్చ జరుగుతోంది. శాసనమండలి సమావేశాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. మరి శాసనసభకు ఏం బాధ వచ్చింది అనేవారు ఉన్నారు. పోనీ హోదా ఇస్తే.. గంటలకు గంటలు మాట్లాడే అవకాశం ఇచ్చినా జగన్ మాట్లాడగలరా? ప్రమాణ స్వీకార సమయంలోనే ఆయన పూర్తిగా అయోమయానికి గురయ్యారు. చాలా ఆత్మ నున్యతా భావంతో మాట్లాడారు. అటువంటి వ్యక్తి వచ్చి 164 మంది ఎమ్మెల్యేలను ఎదుర్కోవడం సాధ్యమా? అది అయ్యే పనేనా? అందుకే జగన్తో పని లేకుండా ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారని ప్రచారం నడుస్తోందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈసారి పేరు మోసిన నేతలు ఎవరూ గెలవలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి, కడప జిల్లా నుంచి అమర్నాథ్ రెడ్డి, మరో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి లాంటి వారే గెలిచారు. మిగతా వారంతా పెద్దగా తెలియని వారే. అయితే ఇప్పుడు జగన్ అభిప్రాయంతో సంబంధం లేకుండా.. ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారని ప్రచారం నడుస్తోంది. అయితే అనర్హత వేటు భయంతోనే వారు సభకు హాజరవుతున్నట్లు సమాచారం. సభకు సమాచారం ఇవ్వకుండా 60 పని దినాలు హాజరు కాకపోతే అనరాహత వేటు వేయవచ్చు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వైసిపి సభ్యులు హాజరు కాలేదు. ఒకే ఒక్క రోజు గవర్నర్ ప్రసంగం నాడు సభకు హాజరయ్యారు. ఆరోజు హాజరు వేసుకున్నారు. కానీ అది చెల్లదని తేలింది. తరువాత కొందరు దొంగ చాటుగా వచ్చి సంతకాలు పెట్టినట్లు తెలియడంతో స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.సెప్టెంబర్ నెలలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలునిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ సమావేశాలకు హాజరు కాకుంటే మాత్రం.. 60 రోజుల కోటా పూర్తి అయిపోతుంది. అందుకే వైసీపీ ఎమ్మెల్యేలు ఒకరితో ఒకరు మాట్లాడుకుని అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. అలా సభకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పాలని భావిస్తున్నారు. అయితే ఆ ఆరుగురు ఎవరు అన్నది మాత్రం తెలియడం లేదు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం సభకు హాజరవుతారని బలంగా ప్రచారం జరుగుతోంది. అయితే వారిని కచ్చితంగా ఆపేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తారు. ఆ ఆరుగురు సభ్యులు సభకు హాజరైతే మాత్రం జగన్మోహన్ రెడ్డి బరువు పోవడం ఖాయం. అయితే ఇందులో తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన వారు ఉన్నారు. కనీసం సభలో మాట్లాడకుండా తమ పదవీకాలం ముగిస్తే.. తమకు ఏం ప్రయోజనమని.. కనీసం మాజీ ఎమ్మెల్యేల కోటా కింద పెన్షన్ తో పాటు రాయితీలు తీసుకోలేమని బాధపడుతున్న వారు ఉన్నారు. అందుకే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# అరుణ... కథ చాలా ఉంది..

నెల్లూరు, సెప్టెంబర్ 5, మన వ్యవస్థ చాలా గొప్పది. అందువల్లే ప్రజాస్వామ్యం ఇప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉంది. కానీ కొంతమంది వ్యక్తుల వల్ల వ్యవస్థ సర్వనాశనమవుతోంది. ప్రజాస్వామ్యం అనే మాటకే తప్పుడు అర్థం వస్తోంది. కొంతమంది వ్యక్తులు చేసే తప్పుడు పనుల వల్ల మన రాజ్యాంగం నగుబాటుకు గురవుతోంది. ఎంతో గొప్ప లక్ష్యంతో మన వ్యవస్థను పెద్దలు నిర్మించారు. కానీ తప్పుడు వ్యక్తుల వల్ల ఆ వ్యవస్థ మొత్తం సర్వనాశనం అవుతోంది. అలాంటిదే ఉదంతం కూడా..మనదేశంలో అన్ని రంగాలను రాజకీయ శక్తి ప్రభావితం చేస్తుంది. ఎంతటి గొప్ప వ్యవస్థ అయినా సరే రాజకీయ నాయకుల ముందు తలవంచాల్సిందే.. అది ఆమెకు నచ్చింది. పుట్టింది సామాన్య కుటుంబంలో అయినప్పటికీ.. గొప్పగా ఎదగాలని.. పదిమందితో జేజేలు కొట్టించుకోవాలని ఆమెకు ఉండేది. వాస్తవానికి ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఆమె సన్మార్గంలో వెళ్తే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ కష్టపడే ఓపిక ఆమెకు లేదు. దేన్నైనా సులువుగా సాధించాలని కోరికతో ఆమె అడ్డదారులు తొక్కింది. ఫలితంగా ఆమె అసలు రంగు బయటపడి ఇప్పుడు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తోంది.ఇటీవల కాలంలో నెల్లూరులో అరుణ గురించి విపరీతమైన చర్చ జరిగింది. నేరమయ కార్యకలాపాలతో.. నేరస్తులతో అంటకాగి.. ఆమె ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. బృందాలను నియమించుకొని అడ్డగోలు కార్యకలాపాలకు పాల్పడింది. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఒక యాప్ ను తనకు అనుకూలంగా మార్చుకుంది. దానిని తన రాజకీయ జీవితానికి ప్రచారంగా వాడుకుంది. పోలీసులతో సన్నిహిత సంబంధాలను మొదలుపెట్టింది. వారితో రాసలీలలు కొనసాగించింది. వాటిని వివిధ రూపాలలో చిత్రీకరించడం.. వాటి ద్వారా పోలీసు ఉన్నతాధికారులను బెదిరించడం.. తనకు అనుకూలంగా అన్ని పనులు చేసుకోవడం.. ఇలా సాగిపోయింది ఆమె వ్యవహారం. ఏకంగా ప్రభుత్వ పరిపాలనకు గుండెకాయ లాంటి సచివాలయం దాకా ఆమె వెళ్లగలిగింది. వెళ్లడం మాత్రమే కాదు అందరినీ ప్రభావితం చేసింది. ఒకానొక దశలో 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి నెల్లూరు జిల్లాలోని ఏదో ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని ఆమె అనుకుంది. ఒకవేళ వైసీపీ ప్రభుత్వం గనుక మరలా ఏర్పడితే కచ్చితంగా హోం మంత్రి అవుతానని ఆమె చెప్పుకోవడం మొదలుపెట్టింది. చెప్పుకోవడమే కాదు పలు వర్గాల నుంచి డబ్బు కూడా



వసూలు చేసింది.నేరమయ వ్యక్తులు.. చీకటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు.. అసాంఘిక శక్తులు.. వీరంతా కూడా ఆమెకు డబ్బును సర్దుబాటు చేశారు. ఆమె అనుకున్నట్టుగా టికెట్ రాకపోవడంతో కొంత ఇబ్బంది పడినప్పటికీ.. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కాకపోవడంతో మరింత నిరాశలో కూరుకుపోయింది. ఇదే క్రమంలో 6 నెలలపాటు నిశ్శబ్దంగా ఉండిపోయింది. కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పడం మొదలుపెట్టింది. తనకు అలవాటైన వీడియో రికార్డులను అందుకు ఉపయోగించుకుంది. ఆ తర్వాత అసలు వ్యవహారం మొదలుపెట్టింది. అయితే ఆమె ఆటకు ఆదిలోనే కూటమి ప్రభుత్వ పెద్దలు అడ్డుకట్ట వేయడంతో.. జైలుకు వెళ్ళింది. లేకపోతే కథ మరో విధంగా ఉండేది. ఏది ఏమైనప్పటికీ ఎక్కడో సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె సన్మార్గంలో పయనించాల్సింది పోయి.. అడ్డదారులు తొక్కింది. చివరికి ఇలా జైలు పాలైంది.


# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు నెయ్యి అసలే తినొద్దు!



మనం తీసుకునే ఆహారంలో మన శరీరానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. అయితే అన్ని ఆహారాలు అందరికీ మేలు చేయవు. వారి శరీర తత్వాన్ని బట్టి, వారికి ఉన్న ఇతర అనారోగ్య సమస్యలను బట్టి కొన్ని ఆహారాలు మేలు చేస్తే, కొన్ని ఆహారాలు హాని చేస్తాయి. మన శరీరానికి, ఆరోగ్యానికి నెయ్యితో ఎన్నో లాభాలు ఉంటాయని చాలామంది డైటీషియన్లు చెబుతారు. నెయ్యిలో ఫుల్ పోషకాలు అయితే కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరిగా నెయ్యికి దూరంగా ఉండాలని కూడా హెచ్చరిస్తున్నారు. సహజంగా నెయ్యిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. నెయ్యిలో విటమిన్ ఏ, విటమిన్ డి, విటమిన్ ఈ, విటమిన్ కె, ఒమేగా త్రీ, ఒమేగా సిక్స్ ఫ్యాటీ ఆసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, బ్యూటీరిక్ యాసిడ్స్, లీనోలిక్ వంటి బోలెడు పోషకాలు ఉంటాయి. . ఇలా ట్రై చేస్తే చాలు..!" వీరు నెయ్యికి దూరంగా ఉండాలి అయితే ఈ పోషకాలు ఇది తీసుకున్న వారికి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయని చెబుతారు. కానీ కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు నెయ్యి తినకూడదని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ముఖ్యంగా రక్తంలో షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు నెయ్యికి దూరంగా ఉండాలి. ఒకవేళ వారు తిన్నప్పటికీ చాలా మితంగా నెయ్యిని ఉపయోగించాలి. డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నవారు నెయ్యి ఎంత తక్కువగా తింటే అంత మంచిది. ఈ సమస్య ఉంటే నెయ్యి తీసుకోకూడదు నెయ్యిలో ఉండే కొవ్వుల కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. కనుక వీరు నెయ్యి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడేవారు నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిది. నెయ్యిలో ఉండే సాచ్యురేటెడ్ కొవ్వులు మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మరింత పెంచే ప్రమాదం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో బాధపడే వారు కూడా నెయ్యిని ఎక్కువగా తీసుకోకూడదు. ఖనీలివతీవట ఃఎ ఈ సమస్యలుంటే నెయ్యి తినకూడదు గ్యాస్, ఎసిడిటీ, వికారం, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడేవారు నెయ్యి ఎక్కువగా తీసుకుంటే కడుపునొప్పి వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇక లివర్ వ్యాధితో బాధపడే వారు కూడా నెయ్యికి దూరంగా ఉండాలి. లివర్ సిర్రోసిస్, హెపటైటిస్ రోగులు నెయ్యి పూర్తిగా మానేస్తే మంచిది. చాలామందికి మిల్క్ ప్రొడక్ట్స్ కు సంబంధించిన పదార్థాలు ఏమి తీసుకున్న రియాక్షన్ వస్తుంది. చర్మం పైన దద్దుర్లు, మంట, వాపు వంటి సమస్యలు వస్తాయి."'జమిలి' బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం ఇదే: సభలో రణరంగమే..!!" వీరికి నెయ్యితో డేంజర్.. జాగ్రత్త అలాంటివారు కూడా నెయ్యిని తీసుకోకుండా ఉంటేనే మంచిది. ఒబేసిటీతో బాధపడేవారు, గర్భిణీ మహిళలు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు నెయ్యి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీరు నెయ్యి తీసుకోకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ ఈ సమస్యలతో బాధపడేవారు నెయ్యి తీసుకోవాలి అనుకుంటే వైద్యుల సలహాతో తీసుకోండి.

# మీరు ఎప్పుడైనా మసాజ్ చేయించుకున్నారా?

మన పూర్వీకులు తినే ఆహారం చాలా బలవర్ధకంగా ఉండేది. దీనివల్ల వారికి 70 నుంచి 80 సంవత్సరాల వయసు వచ్చినా చాలా దృఢంగా ఉండేవారు. కాలక్రమేణా జీవనశైలిలో మార్పు వచ్చింది. తినే ఆహారంలో మార్పులు చోటుచేసుకున్నాయి. రాగులు, జొన్నలు, సజ్జలు, చిరుధాన్యాలకు బదులుగా పిజ్జాలు, వేయించిన వస్తువుల్లాంటి ఫాస్ట్ ఫుడ్స్ కు అలవాటుపడ్డారు. అప్పటినుంచి ప్రజల ఆరోగ్యంలో మార్పు రావడం ప్రారంభమైంది. ఉద్యోగాలు కూడా ఎక్కువ సమయం కూర్చొని చేసేవే కావడంతో మరింత అనారోగ్య సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి. ఇటువంటివారికి మసాజ్ అనేది మంచి థెరపీలా పనిచేస్తుంది. మసాజ్ చేయించుకోవడంవల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో తెలుసుకుందాం. శారీరక ప్రయోజనాలు కండరాల నొప్పులు తగ్గుతాయి మసాజ్ చేయడం వల్ల కండరాలు రిలాక్స్ అవుతాయి, నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగం. బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" రక్తప్రసరణ మెరుగుపడుతుంది మసాజ్ చేయడం వల్ల రక్తనాళాలు వెడల్పు అవుతాయి, రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్, పోషకాలు అందుతాయి.



రోగనిరోధక శక్తి పెరుగుతుంది మసాజ్ చేయడం వల్ల తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరిగి రోగనిరోధక శక్తి బలపడుతుంది. "పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది?" ఒత్తిడి తగ్గుతుంది మసాజ్ చేయడం వల్ల కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయి తగ్గి, మనసు ప్రశాంతంగా ఉంటుంది. నిద్ర మెరుగుపడుతుంది మసాజ్ చేయడం వల్ల శరీరం, మనస్సు రిలాక్స్ అవుతాయి, నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. గాయాలు త్వరగా మానతాయి మసాజ్ చేయడం వల్ల దెబ్బతిన్న కణజాలానికి రక్తప్రసరణ మెరుగుపడుతుంది. గాయాలు త్వరగా మానతాయి."అల్పాహారంగా మొలకెత్తిన గింజలను తింటున్నారా?" మానసిక ప్రయోజనాలు ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి మసాజ్ చేయడం వల్ల ఎండార్ఫిన్లు విడుదలవుతాయి, ఇవి సహజ నొప్పి నివారణలు, మూడ్ బూస్టర్‌లుగా పనిచేస్తాయి. పట్ల అనుచిత వ్యాఖ్యలా..? అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటున్న కాంగ్రెస్ । 5 మానసిక ప్రశాంతత లభిస్తుంది మసాజ్ చేయడం వల్ల మనస్సు రిలాక్స్ అవుతుంది, ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. ఏకాగ్రత పెరుగుతుంది మసాజ్ చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది, ఏకాగ్రత, పనితీరు మెరుగుపడతాయి. ఇతర ప్రయోజనాలు: చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది మసాజ్ చేయడం వల్ల చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. జుట్టు పెరుగుతుంది తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు కుదుళ్లకు రక్తప్రసరణ మెరుగుపడి జుట్టు పెరుగుతుంది. మసాజ్ రకాలు స్వీడిష్ మసాజ్ ంటలవతీబితిబవఎవనిబి ఇది అత్యంత సాధారణ రకం మసాజ్. కండరాలను రిలాక్స్ చేయడానికి, రక్తప్రసరణను మెరుగుపరచడానికి రూపొందించబడింది. డీప్ టిష్యూ మసాజ్ ఈ రకమైన మసాజ్ కండరాల లోతైన పొరలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది దీర్ఘకాలిక నొప్పులు, కండరాల బిగుతుకు ఉపయోగపడుతుంది. హాట్ స్టోన్ మసాజ్ ఈ రకమైన మసాజ్‌లో వేడి రాళ్లను ఉపయోగిస్తారు. ఇది కండరాలను రిలాక్స్ చేయడానికి, ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. అరోమాథెరపీ మసాజ్ ఈ రకమైన మసాజ్‌లో ముఖ్యమైన నూనెలను ఉపయోగిస్తారు. ఇది విశ్రాంతిని ప్రోత్సహించడానికి, మూడ్‌ను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

# వాటర్ హీటర్ నీళ్ళతో స్నానం చేస్తున్నారా? అయితే తెలుసుకోండి!

చలికాలంలో దాదాపు అందరూ వేడి నీళ్లతోనే స్నానం చేయాలని భావిస్తారు. ఇక వేడి నీళ్లతో స్నానం చేయడం కోసం కొంతమంది వాటర్ హీటర్లను ఉపయోగిస్తారు. అయితే ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ ను ఉపయోగించి నీళ్లను వేడి చేయడం వల్ల ఆ నీళ్లను స్నానం చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రిక్ హీటర్ తో కాగిన నీళ్ళ స్నానం చేస్తున్నారా? ఎలక్ట్రిక్ హీటర్ తో వేడెక్కిన నీళ్లను స్నానం చేయడం వలన మనకు అనేక చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాటర్ హీటర్ తో బాగా కాగిన నీళ్లను ఒంటిపై పోసుకోవడం వల్ల తలనొప్పి వంటి సమస్య వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం ఇదే: సభలో రణరంగమే..!!" త్వరగా వృద్ధాప్యం.. చర్మానికి హాని వాటర్ హీటర్ వాడుతున్న సమయంలో కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు విడుదల కావడం వల్ల ఇది మన శరీరానికి హాని చేస్తుందని చెబుతున్నారు.వాటర్ హీటర్ తో కాగిన నీళ్లను స్నానం చేయడం వలన చిన్న వయసులోనే శరీరం పైన ముడతలు వచ్చే అవకాశం ఉంటుందని, వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయని హెచ్చరిస్తున్నారు. చర్మ సహజ పీహెచ్ కు దెబ్బ వాటర్ హీటర్ ను ఉపయోగించి వేడి చేసిన నీళ్లలో మన చర్మం యొక్క పీహెచ్ స్థాయిలను దెబ్బతీసే గుణాలు ఉంటాయని, వాటర్ హీటర్ తో వేడిచేసిన నీళ్లతో స్నానం చేయడం వల్ల చర్మం యొక్క సహజ పీహెచ్ సమతుల్యత పోతుందని చెబుతున్నారు. దీని కారణంగా చర్మసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వాటర్ హీటర్ తో కాగిన నీళ్లను స్నానం చేయడం వల్ల జుట్టు దెబ్బతింటుందని, జుట్టు పాడైపోతుందని చెబుతున్నారు. జుట్టుకు హాని.. వాటర్ హీటర్ తో జాగ్రత్త వాటర్ హీటర్ తో కాగిన నీళ్లను పోసుకుంటే జుట్టు పొడిగా, పెళుసుగా మారి ఎక్కువగా ఊడిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు . ఇక ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ వినియోగించడం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని, ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ ను జాగ్రత్తగా ఉపయోగించకపోతే అనవసరమైన ఇబ్బందులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.


# పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది?



పొట్లకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొన్ని ఆహారాలతో కలిపి పొట్లకాయను తినకూడదు. అలా తింటే జీర్ణ సమస్యలు, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పొట్లకాయ తింటున్నప్పుడు లేదా తిన్న తర్వాత తినకూడని ఆహారాలు ఏమిటో చూద్దాం: పాల ఉత్పత్తులు: పొట్లకాయ తిన్న వెంటనే పాలు, పెరుగు, మజ్జిగ వంటివి తీసుకోకూడదు. పొట్లకాయ త్వరగా జీర్ణమవుతుంది. కానీ పాలు, పాల ఉత్పత్తులు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. కనుక ఈ రెండూ కలిపి తింటే జీర్ణక్రియకు ఆటంకం కలిగి గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పొట్లకాయతో పెరుగు కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ంశ్రీబనీ ఖీవజీట "పరగడుపున నిమ్మరసం తాగే వారికి హెచ్చరిక!" సిట్రస్ పండ్లు: నిమ్మకాయ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తినకూడదు. ఈ పండ్లలో ఆమ్ల గుణాలు ఎక్కువగా ఉండటం వల్ల పొట్లకాయ జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. అసిడిటీ సమస్యలు వస్తాయి. మాంసం: పొట్లకాయ తిన్న తర్వాత మాంసం తినడం కూడా మంచిది కాదు. మాంసంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పొట్లకాయతో కలిపి మాంసం తింటే జీర్ణ వ్యవస్థపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయి. కొబ్బరి: పొట్లకాయ , కొబ్బరి రెండూ చల్లని స్వభావాన్ని కలిగి ఉంటాయి. వీటిని కలిపి తింటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉంది. ఖీవఇనీఎఎవనిటవట బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" తీపి పదార్థాలు: పొట్లకాయ తిన్న తర్వాత తీపి పదార్థాలు, ముఖ్యంగా చక్కెర ఎక్కువగా ఉండే స్వీట్లు, చాక్లెట్లు తినకూడదు. ఇవి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ఖనీలివతీవట ఃఎ గుడ్డు, మాంసం: గుడ్డులో ప్రోటీన్లు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. గుడ్లు లేదా మాంసం వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను దీనితో కలపడం వల్ల కడుపులో నెమ్మదిగా జీర్ణమయ్యే అవకాశం ఉంటుంది. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పొట్లకాయ త్వరగా జీర్ణమవుతుంది. ఈ రెండూ కలిపి తింటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మసాలాలు: పొట్లకాయతో ఎక్కువగా మసాలాలు వేసిన ఆహారాలు తీసుకోకపోవడం మంచిది. మసాలాలు జీర్ణక్రియను ప్రభావితం చేస్తాయి. కనుక పొట్లకాయను తక్కువ మసాలా , సరైన చక్కటి ఆహారంతో తీసుకోవడం ఉత్తమం. దీనికి అనుకూలమైన పప్పులు లేదా దక్షిణాది సాంప్రదాయమైన వంటకాలతో తింటే మంచి ఫలితాలు పొందవచ్చు.'నల్ల జీలకర్రతో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు.. తరచూ వాడితే!" అయితే ఈ ఆహారాలు అందరికీ ఒకే విధంగా పనిచేయకపోవచ్చు. కొందరికి ఎలాంటి సమస్యలు రాకపోవచ్చు. కానీ జీర్ణ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. పొట్లకాయను ఆరోగ్యకరమైన ఆహారంతో కలిపి తీసుకుంటే దాని ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు.

# రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!

రోజూ బ్రేక్‌ఫాస్ట్ కోసం ఓట్స్ తినడం ఆరోగ్యానికి మంచిదని చాలామంది భావిస్తారు. ఇది నిజమే, ఓట్స్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కానీ, ప్రతి ఆహారంలోనూ లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. రోజూ ఓట్స్ తినడం వల్ల కలిగే కొన్ని దుష్ప్రభావాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం: 1. పోషకాహార లోపం: ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీనివల్ల ఇతర పోషకాలు కలిగిన ఆహారాలు తీసుకోవడానికి ఆసక్తి చూపకపోవచ్చు. దీని ఫలితంగా శరీరానికి అవసరమైన ఇతర పోషకాలు అందక పోషకాహార లోపం ఏర్పడే అవకాశం ఉంది. ఓట్స్‌లో కొన్ని రకాల విటమిన్లు , ఖనిజాలు మాత్రమే ఉంటాయి. శరీరానికి అన్ని రకాల పోషకాలు అందాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. కేవలం ఓట్స్‌పైనే ఆధారపడటం మంచిది కాదు. ంశ్రీబనీ ఖీవజీట "పరగడుపున నిమ్మరసం తాగే వారికి హెచ్చరిక!" 2. జీర్ణ సమస్యలు: కొంతమందికి ఓట్స్‌లో ఉండే గ్లూటెన్ అనే ప్రోటీన్ వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు కలగవచ్చు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మొదటిసారి ఓట్స్ తినడం మొదలుపెట్టినప్పుడు కొందరికి జీర్ణ సమస్యలు వస్తాయి. శరీరం ఫైబర్‌కు అలవాటు పడే కొద్దీ ఈ సమస్య తగ్గిపోతుంది. 3. ఫైటిక్ యాసిడ్: ఓట్స్‌లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాలను (కాల్షియం, ఐరన్, జింక్) శరీరం గ్రహించడాన్ని తగ్గిస్తుంది. రోజూ ఎక్కువగా ఓట్స్ తినేవారిలో ఖనిజాల లోపం వచ్చే అవకాశం ఉంది. ఓట్స్‌ను నానబెట్టి తినడం వల్ల ఫైటిక్ యాసిడ్ ప్రభావం కొంతవరకు తగ్గుతుంది. 4. కలుషితాలు: కొన్ని ఓట్స్ ఉత్పత్తులలో కలుషితాలు ఉండవచ్చు. ఇటీవల కొన్ని పరిశోధనలలో ఓట్స్‌లో క్లోర్‌మెక్వాట్ అనే రసాయనం ఉన్నట్లు గుర్తించారు. ఇది ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, మంచి బ్రాండ్ ఓట్స్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "నల్ల జీలకర్రతో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు.. తరచూ వాడితే!" 5. అధిక చక్కెర మరియు క్యాలరీలు: రెడీమేడ్ ఓట్స్ ప్యాకెట్లలో చక్కెర, కృత్రిమ రుచులు మరియు క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని రోజూ తినడం వల్ల బరువు పెరగడం మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ప్లెయిన్ ఓట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. రుచి కోసం పండ్లు, నట్స్ వంటివి కలుపుకోవచ్చు. జాగ్రత్తలు: మంచి బ్రాండ్ ఓట్స్‌ను ఎంచుకోవాలి. ప్లెయిన్ ఓట్స్‌ను తీసుకోవడానికి ప్రయత్నించండి. ఓట్స్‌తో పాటు పండ్లు, గింజలు, కూరగాయలు, ప్రోటీన్ పుష్కలంగా ఉండే ఆహారాలు చేర్చడం అవసరం. ఓట్స్ ఆరోగ్యకరమైన ఆహారమే కానీ, దానిని రోజూ ఎక్కువగా తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉంది. కాబట్టి, మితంగా తింటూ, సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండండి. జీర్ణ సమస్యలు ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.






# ప్రశంసలే కాదు, లాభాల్లో వాటా కూడా



సినిమా నిర్మాణమనేది అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఏ నిర్మాత అయినా గొప్ప సినిమా చేస్తున్నామనే నమ్మకం, ఆలోచనతోనే అందులోకి దిగుతారు. కానీ కొన్నిసార్లు వారి ఆలోచనలు, నమ్మకాలు తప్పని నిరూపిస్తూ సినిమాలు ఫ్లాపులుగా నిలిస్తే, మరికొన్ని సార్లు మాత్రం ఊహించని విధంగా సినిమా బ్లాక్ బస్టర్ అయి నిర్మాతలకు కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. సక్సెస్‌ఫుల్ నిర్మాతగా కూడా.. అయితే అలా వచ్చిన లాభాలు నిర్మాతలకే ఉంటాయి తప్పించి చిత్ర యూనిట్ కు అందులో ఎలాంటి షేర్ ఉండదు. కానీ మలయాళ నటుడు, నిర్మాత దుల్కర్ సల్మాన్ ఈ విషయంలో కొత్త మార్పు తీసుకొస్తున్నారు. దుల్కర్ గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. మలయాళ ఇండస్ట్రీలోని సెన్సేషనల్ నటుల్లో ఆయన కూడా ఒకరు. దుల్కర్ కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా పలు సినిమాలు చేస్తూ ఉంటారు.భారీ లాభాలను అందుకున్న లోకా ఆయనకు సినిమాపై ఉన్న అభిరుచి, అతన్ని మంచి సినిమాలు చేసేలా చేస్తుంది. దుల్కర్ బ్యానర్ నుంచి తాజాగా వచ్చిన లోకా: పార్ట్1- చంద్ర బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ గా నిలిచింది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమా మంచి లాభాలను అందుకుంది. అయితే లోకా సక్సెస్ కేవలం తనది మాత్రమే కాదని, చిత్ర యూనిట్ లోని ప్రతీ ఒక్కరిదీ అని దుల్కర్ మొదటి నుంచి ప్రశంసలు కురిపిస్తూనే ఉన్నారు. చిత్ర యూనిట్ తో లాభాలను పంచుకుంటా కేవలం ప్రశంసలతో ఆగకుండా సినిమా లాభాలను కూడా చిత్ర యూనిట్ తో షేర్ చేసుకోవాలనుకుంటున్నట్టు దుల్కర్ అనౌన్స్ చేశారు. సాధారణంగా నిర్మాతలెవరైనా సరే లాభాలొస్తే వాటిని చిత్ర యూనిట్ తో షేర్ చేసుకోరు. కానీ దుల్కర్ మాత్రం అందరికీ తన లాభాల్లో షేర్ ఇస్తానని చెప్పి ఆశ్చర్యపరిచారు. లోకా కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి వర్క్ ఏశారని, సినిమాకు ఖర్చు పెట్టిన ప్రతీ పైసా స్క్రీన్ పై కనిపిస్తుందని, దానికి కారణం తన టీమ్ యే నని దుల్కర్ అన్నారు. కేవలం ఫస్ట్ పార్ట్ మాత్రమే కాదని, లోకా నుంచి తర్వాత ఇచ్చే సినిమాల లాభాలను కూడా సక్సెస్ కు రీజన్ అయిన తన టీమ్ తో షేర్ చేసుకుంటానని దుల్కర్ ప్రకటించారు. కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాను తెలుగులో సితార ఎంటర్టైన్మెంట్స్ రిలీజ్ చేసింది.



# శర్వానంద్ సినిమా ఎక్కడిదాకా వచ్చింది..?



టాలెంటెడ్ హీరో శర్వానంద్ చివరి సినిమా మనమే కూడా బాక్సాఫీస్ దగ్గర అంత బాగా పర్ఫార్మ్ చేయలేదు. తను ఎంచుకునే కథలు డిఫరెంట్ గా ఉంటున్నా కూడా ఎందుకో శర్వానంద్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయలేకపోతున్నాడు. ప్రస్తుతం శర్వానంద్ 3 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ 3 సినిమాలతో అయినా తిరిగి హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు. శర్వానంద్ చేస్తున్న సినిమాకు నారి నారి నడుమమురారి అనే టైటిల్ పెట్టారు. ఆ సినిమాలో శర్వానంద్ కి జోడీగా సం యుక్త మీనన్, సాక్షి వైద్య నటిస్తున్నారు. రాం అబ్బరాజు డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. సంపత్ నంది ఒక క్రేజీ సినిమా.. శర్వానంద్ నెక్స్ట్ ఒక రేసింగ్ బ్యాక్ డ్రాప్ మూవీ చేస్తున్నాడు. ఆ సినిమాను అభిలాష్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఐతే ఆ సినిమా షూటింగ్ ఎక్కడిదాకా వచ్చింది అన్న అప్డేట్ అయితే బయటకు రాలేదు.

ఇక శర్వానంద్న్ తో సంపత్ నంది ఒక క్రేజీ సినిమా చేస్తున్నాడు. పీరియాడిక మూవీగా రాబోతున్న ఈ సినిమాకు బోగి అనే టైటిల్ లాక్ చేశారు. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా రాబోతుంది. శర్వానంద్ కెరీర్ లో ఒక సూపర్ హిట్ సినిమా కోసం ఎదురుచూస్తున్నాడు. అందుకే రాబోతున్న 3 సినిమాల్లో 3 కూడా డిఫరెంట్ స్టోరీస్ తో డిఫరెంట్ జోనర్స్ ట్రై చేస్తున్నాడు. శర్వానంద్ ఫ్యామిలీ ఆడియన్స్ కోసం నారి నారి నడుమ మురారి వస్తుంది. ఇక రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న సినిమా తో అడ్వెంచర్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్ ని టార్గెట్ చేస్తున్నాడు.బోగి సినిమాతో మాస్ యాక్షన్.. సంపత్ నంది బోగి సినిమాతో మాస్ యాక్షన్ అది కూడా పీరియాడికల్ కథ కాబట్టి సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. తప్పకుండా ఈ సినిమాలు శర్వానంద్ కోరుకుంటున్న సూపర్ హిట్ అందిస్తాయనే అనిపిస్తుంది. యువ హీరోల్లో మాస్ స్టామినా ఉండి సరైన సక్సెస్ లు లేక కెరీర్ లో వెనకపడ్డాడు శర్వానంద్. అతనికి ఒక మంచి జోష్ ఇచ్చే హిట్ వస్తే తప్పకుండా శర్వా కెరీర్ ట్రాక్ ఎక్కే ఛాన్స్ ఉంటుంది. కథల ఎంపికలో కొత్తదనం కోరుకునే శర్వానంద్ రాబోతున్న సినిమాలతో కూడా తన మార్క్ స్పెషాలిటీ చూపించాలని ఫిక్స్ అయ్యాడు. అంతేకాదు శర్వానంద్ మాస్ క్యాలిబర్ ఏంటో చూపించేలా బోగిని అంచనాలకు మించి ఉండేలా చేస్తున్నారట. సంపత్ నంది కూడా ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ మెగా ఫోన్ పట్టుకుంటున్నాడు కాబట్టి సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని అంటున్నారు. శర్వానంద్ ఈ 3 సినిమాలు నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లానింగ్ ఉంది. 2026 శర్వానంద్ కి బిగ్ ఇయర్ అని చెప్పొచ్చు. రాబోతున్న 3 సినిమాల్లో రెండు హిట్ అయినా కూడా శర్వా కెరీర్ మళ్లీ ఊపందుకున్నట్టే లెక్క.

# ఆ పాటల కు రికార్డుల మోత ఖాయమట

మెగాస్టార్ చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా కుర్ర హీరోలకు సమానంగా వరుస సినిమాలను లైన్ లో పెట్టి చాలా బిజీగా ఉన్నారు. ఆల్రెడీ విశ్వంభర షూటింగ్ ను పూర్తి చేసిన చిరూ, ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మన శంకరవరప్రసాద్ గారు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ మంచి అంచనాలున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ ఆ అంచనాలకు తగ్గట్టే అనిల్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా, రీసెంట్ గా చిరూ బర్త్ డే సందర్భంగా మూవీ నుంచి రిలీజైన టైటిల్ గ్లింప్స్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. అనిల్ ఈ సినిమాను శరవేగంగా పూర్తి చేస్తుండగా, తాజాగా చిత్ర యూనిట్ మన శంకరవరప్రసాద్ గారుకి సంబంధించిన అప్డేట్ ను షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేసింది. పండక్కి విజువల్ ట్రీట్ గ్యారెంటీ ఆల్రెడీ కేరళలో షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ ఇప్పుడు కొత్త షెడ్యూల్ కు రెడీ అయింది. సెప్టెంబర్ 5 నుంచి 19 వరకు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని, ఈ షెడ్యూల్ లో రెండు సాంగ్స్ ను షూట్ చేయనున్నారని, ఈ రెండు పాటలూ రికార్డుల పరంగా మోత మోగించడం ఖాయమని, 2026 సంక్రాంతికి మెగా ఫ్యాన్స్ కు విజువల్ ట్రీట్ తో పాటూ ఫుల్ మీల్స్ ఖాయమని టీమ్ పేర్కొంది. నెక్స్ట్ సమ్మర్ లో విశ్వంభర  అక్టోబర్ 5 నుంచి మొదలయ్యే షెడ్యూల్ లో వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని రీసెంట్ గా నిర్మాతల్లో ఒకరైన సాహు గారపాటి తెలిపారు. దీంతో పాటూ చిరూ నుంచి నెక్స్ట్ ఇయర్ విశ్వంభర కూడా రిలీజ్ కానుంది. బింబిసార డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా, నెక్స్ట్ ఇయర్ సమ్మర్ కు విశ్వంభరను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చిరూ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తర్వాత చిరంజీవి బాబీ దర్శకత్వంలో ఓ సినిమాను, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో సినిమాను లైన్ లో పెట్టారు.



# నాగార్జున రూటే కానీ.. నాగ చైతన్య సెపరేటు..!

అక్కినేని లెగసీ ముందుకు తీసుకెళ్తున్న మూడో తరం హీరో యువ సామ్రాట్ నాగ చైతన్య. తాత, తండ్రి నట వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని నటుడిగా తనను తాను మలచుకుంటూ వస్తున్నాడు నాగ చైతన్య. జోష్ తో మొదలైన ఈ అక్కినేని హీరో కెరీర్ నేటితో 16 ఏళ్లు పూర్తి చేసుకుంది. జోష్ నుంచి తండేల్ వరకు నాగ చైతన్య కెరీర్ లో ఎన్నో ప్రయోగాలు చేశాడు. తొలి సినిమా జోష్ తోనే స్టూడెంట్ లైఫ్ ని వివరిస్తూ అతను చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా చేసింది. ఒశ్రీబనీ ఖీవజీట - మూవీ రివ్యూ : మదరాసి ఇక ఏమాయ చేసావే సినిమాతో రొమాంటిక్ హిట్ అందుకుని అక్కినేని ఫ్యామిలీ రొమాంటిక్ ఇమేజ్ ని కొనసాగించాడు. ఏమాయ చేసావే నుంచి అటు రొమాంటిక్ ఎంటర్టైనర్ లతో పాటు మాస్ కమర్షియల్ సినిమాల్లో కూడా నటించాడు నాగ చైతన్య. ఐతే చైతు కెరీర్ ని టర్న్ తిప్పిన సినిమా మజిలి. సీరియస్ అండ్ ఎమోషనల్ రోల్స్ లో అతని మార్క్ ని చాటుతూ సక్సెస్ అందుకున్నాడు. లవ్ స్టోరీతో ఇంపాక్ట్.. లవ్ స్టోరీతో కూడా నాగ చైతన్య తన ఇంపాక్ట్ చూపించాడు. ఇక తండేల్ తో తన పర్ఫార్మెన్స్ తో ఆడియన్స్ చేత విజిల్స్ కొట్టించుకున్నాడు. నాగ చైతన్య ఇప్పుడు ఎలాంటి పాత్రలో అయినా చేయగలడు చేస్తాడు అనేలా ప్రూవ్ చేసుకుంటూ వచ్చాడు. అంతేకాదు చైతు కొన్ని సినిమాల్లో ప్రస్తావించే విషయాలు టెక్నికల్ గా చాలా వాల్యుబుల్ అనిపిస్తాయి. యుద్ధం శరణం సినిమాలో డ్రోన్ కెమెరా చూపించాడు.. ఆ తర్వాత అదే పంథాలో చాలా సినిమాలు వచ్చాయి. ఇక థాంక్యు సినిమాలో ఏఐ ప్రస్తావన చేశాడు. ఏఐ తో హ్యూమన్ హెల్త్ ఇష్యూస్ సాల్వ్ చేసే విషయం గురించి ప్రస్తావించాడు.



తండేల్ లో ఫిషర్ మెన్ లైఫ్ ని చూపించి.. పాకిస్తాన్ వెళ్లిన వాళ్లు ఎలా మళ్లీ ఇండియాకు వచ్చారో ఆ డేర్ నెస్ చూపించాడు. నాగ చైతన్య సవ్యసాచి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఆ సినిమాలో హ్యాండ్ సింద్రోం తో కనిపించాడు చైతన్య. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు కానీ అటెంప్ట్ అందరినీ సర్ ప్రైజ్ చేసింది.అందరిలా రొటీన్ సినిమాలు చేస్తే స్పెషల్ ఏముంది. కొత్త కథలు.. తమ ఫ్యామిలీ లెగసీని కొనసాగించే కథలను ఎంపిక చేసుకోవడంలో ముందుంటాడు నాగ చైతన్య. తండేల్ తో నటుడిగా మరో పది మెట్లు ఎక్కేసిన నాగ చైతన్య నెక్స్ట్ తన 24వ సినిమా థ్రిల్లర్ జోనర్ లో చేస్తున్నాడు. విరూపాక్ష సినిమా చేసిన కార్తీక్ దండు డైరెక్షన్ లో ఈ సినిమా వస్తుంది. సినిమాలే కాదు విక్రం కుమార్ తో నాగ చైతన్య చేసిన ధూత వెబ్ సీరీస్ కూడా ఆడియన్స్ ని అలరించింది. సినిమాల్లో నటిస్తూ వెబ్ సీరీస్ లు చేస్తే మార్కెట్ మీద ఎఫెక్ట్ పడుతుంది లాంటి ఓల్డ్ పరామీటర్స్ ని బ్రేక్ చేస్తూ నాగ చైతన్య ధూత తో అదరగొట్టేశాడు.  నాగార్జున టచ్ చేసిన అన్ని చేస్తూ.. చైతన్య ఫిల్మోగ్రఫీ చూస్తే రొమాంటిక్, యాక్షన్, మాస్, ఎమోషనల్ ఇలా నాగార్జున టచ్ చేసిన అన్ని చేస్తూ తనకంటూ కొత్త పంథా వెతుక్కుంటూ తన మార్గాన్ని తానే వేసుకుంటూ వెళ్తున్నాడు నాగ చైతన్య. 16 ఏళ్ల కెరీర్ లో నటుడిగా ఎన్నో ప్రశంసలు.. సక్సెస్ లు.. ఫెయిల్యూర్స్.. అవార్డులు.. రివార్డులు.. హిట్టు సినిమాలు.. ఫ్లాపైన బొమ్మలు.. జర్నీ మొదలు పెట్టిన టైం లో నాగ చైతన్య ఏం ఆలోచించాడో కానీ తన ప్రతిభతో అక్కినేని వారసుడిగా నట వారసుడిగా ఇంకా మరెన్నో చేయాల్సి ఉందని గుర్తించాడు. తప్పకుండా చేస్తాడు.. నాగ చైతన్య 16 ఏళ్ల కెరీర్ లో సినిమా సినిమాకు బెస్ట్ ఇచ్చుకుంటూ ఫలితాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ వస్తున్నాడు నాగ చైతన్య. కెరీర్ లో అతను ఇంకా చాలా ఎత్తుకి ఎదగాలని ఆశిద్దాం.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేస్తుంది**

**ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి గురుపూజోత్సవం వేడుకలు**

**- 48 మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





నంద్యాల(విజయసారథి): ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం - 2025 కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డీఈవో జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ముఖ్య అతిథులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం, చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈసారి పదవ తరగతిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు చూడాలన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతితల్లికీ ఆర్థిక సహాయం అందించి తద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. 1వ తరగతి నుండి 12వ తరగతి వరకుప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మన భారత మొట్టమొదటి ఉపరాష్ట్రపతి అలాగే రెండవ రాష్ట్రపతిగా వ్యవహరించారన్నారు. ఆయన విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివనిడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి 137 వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ బాగా పెరిగిందని విద్యార్థులు చదువుతోపాటు మిగతా విషయాలు కూడా తెలుసుకొని మంచి స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు టెక్నాలజీని మన గుప్పెట్లో పట్టుకొని విద్యార్థులకుఆన్లైన్ క్లాసెస్ చెప్పి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్నారు. మెగా డీఎస్సీలో 2600 మంది అభ్యర్థులు కర్నూలు నంద్యాల జిల్లా వారు ఉండడం మనమంతా ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ప్రభుత్వం అనునిత్యం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని రాబోయే జనరేషన్ కు కొన్ని విలువలతో పాటు డిస్ప్లిన్ కూడా పిల్లలకు నేర్పించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటివి ప్రతి స్కూల్లో కూడా ఉండాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఈ యాక్టివిటీస్ ఉంటే లీడర్షిప్ క్వాలిటీ బాగా పెరుగుతాయి పది మందిలో కలిసి ఏ విధంగా మాట్లాడాలి అని తెలుస్తుందన్నారు. విద్యాశాఖ ప్రతి పాఠశాలలో కూడా కంప్యూటర్ నాలెడ్జి తో పాటు ఒక రీడింగ్ కూడా బాగా అలవాటు చేయాలన్నారు. నేను మొదటి పోస్టింగ్ విజయనగరం జిల్లాలో చేసినప్పుడు ఆఫీస్ ముందు ఒక పెద్ద హోర్డింగ్ పెట్టి అందులో విద్యాభివృద్ధికి సంబంధించిన మంచి మంచి సూక్తులు రాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి మంచి సూక్తులు గోడలపై రాయించాలన్నారు. ఏదో ఒక రిమోట్ విలేజ్ లో 35 ఇల్లు ఉన్న ఒక గ్రామం నుంచి వచ్చి ఈరోజు కలెక్టరుగా మీ ముందు మాట్లాడుతున్నాను అంటే నా తల్లిదండ్రులు వారు పెంచిన విధానం వారు నేర్పిన విలువలు నాకు అక్షరాభ్యాసం చేసిన బాలరాజు మాస్టారు. విద్యలో ఇన్ని లెన్స్ ఉంటాయి అని నన్ను ఒక ట్రాక్ లో నడిపించిన అన్నపూర్ణ లెక్కల టీచర్ గారికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానంజిల్లా వ్యాప్తంగా 48 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, లు స్కత్కరించి, జ్ఞాపికా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలి**

**విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే**

**జిల్లా ఇంచార్జి మంత్రి. డా.డోలా బాల వీరాంజనేయ స్వామి.**



విశాఖపట్నం(విజయసారథి): విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి వారిని సక్రమ మార్గంలో నడిపించవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగుల, వయో వృద్ధుల గ్రామ వార్డు సచివాలయాల శాఖామంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటి అంబేద్కర్ అసెంబ్లీ హాల్ లో విశాఖ జిల్లా గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్ విప్, ఎంఎల్సి వేపాడ చిరంజీవి రావు, పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరెంధిర ప్రసాద్ తదితరులు సర్వేపల్లి రాదాక్రిష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి , జ్యోతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, మన చారిత్రిక, ఇతిహాసాలలో గురుకులాల వ్యవస్థ ఉందని, గురువుల వ్యవస్థ అతి ప్రాచీనమైనదని మంత్రి పేర్కొన్నారు. మానవనరులు తయారు చేయడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అన్నారు. కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నూరు శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు పిల్లలకు మార్గదర్శిగా, స్నేహితుడిగా ఉండాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర అంశాలలో కూడా ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. విద్యారంగం నుండి వచ్చి దేశానికి విశిష్ట సేవ చేసిన వ్యక్తి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. పూలే, అబ్దుల్ కలాం వంటి తదితరులు విద్యారంగం నుండి ఉన్నత స్థానానికి ఎదిగారని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యమైన పోషక విలువలు కలిగిన బియ్యంతో పిల్లలకు భోజనం, నాణ్యమైన విద్యా కిట్లు, యూనిఫారం ప్రభుత్వం అందిస్తున్నాదన్నారు. ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శక కోసం కౌన్సిలింగ్ వ్యవస్థ శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకొని వచ్చి, రాజకీయ జోక్యం లేకుండా చేశారన్నారు. మానవ వనరుల శాఖామంత్రి శ్రీ నారా లోకేష్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని, డిఎస్ సి ద్వారా పెద్దఎత్తున నియామకం జరిగిందని, ఎక్కువమందికి ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఎంఎల్ సి చిరంజీవి మాట్లాడుతూ పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మానవ వనరులు ఎక్కువగా ఉన్న దేశాలు అభివృద్ధి చెందుతాయని ,మనకున్న మానవ వనరులను సద్వినియోగం చేయాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ నారా లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని, వాటిని ముందుకు తీసుకు వెళ్ళే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉన్నదన్నారు . ఉపాధ్యాయుడే మన వ్యవస్థ కి అల్టిమేట్ అన్నారు. విద్యా శాఖామంత్రి ఉపాధ్యాయులకు మంచి గౌరవం ఇస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ ప్రతి పాటశాలలో ఏటా అడ్మిషన్లు పెంచటానికి కృషి చేయాలని ,విద్యార్థుల అభ్యున్నతి ఉపాధ్యాయులు పాటుపడాలని అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్ట పరచటానికి మంత్రి లేకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాటశాలల కంటే ప్రభుత్వమే ప్రతి విద్యార్థి మీద ఎక్కువ ఖర్చు చేస్తున్నదని అన్నారు. జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ అవార్డు పొందిన టీచర్లను ఆదర్శంగా తీసుకొని మిగిలిన టీచర్లకు బోధన చేయాలని, ఆఖరు బెంచిలో ఉన్న విద్యార్థులు కూడా అర్థం చేసుకునే విధంగా శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాటశాలలో కంటే ప్రభుత్వ పాటశాలలో మంచి ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని మంచి బోధన చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ ప్రేమ్ కుమార్, ఎపిసి చంద్ర శేఖర్, డిప్యూటి డిఇఓ సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంలో టూరిస్ట్ గౌడ్ శిక్షణ

**శిబిరాన్ని సందర్శించన కలెక్టర్ లక్ష్మీశ**




విజయవాడ,సెప్టెంబర్5: కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరులోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం సందర్శించారు. ఈ కేంద్రంలో 15 మంది అభ్యర్థులకు ఇస్తున్న ట్రావెల్ అండ్ టూరిస్ట్ గైడ్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 28న ప్రారంభం కాగా ఈ నెల 6వ తేదీ శనివారంతో ముగియనుంది. జిల్లా లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఔత్సాహికులకు టూరిజం, ట్రావెల్ గైడ్ అంశాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లాలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటు-లోకి తేవడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. నవ్య రాజధాని అమరావతికి ముఖ ద్వారమైన విజయవాడ, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యాటక రంగా అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏ రంగంలోనైనా కెరీర్ పరంగా ఎదగాలంటే తగిన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.

# ఎరువుల సరఫరాపై కలెక్టర్ సమీక్ష

## రైతులతో నేరుగా ఫోన్ ఇన్ కార్యక్రమం

విజయవాడ,సెప్టెంబర్5: ఎరువుల సరఫరా, సమస్యలపై రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి రైతుల నుంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరు, నందిగామ, గొల్లపూడి.. ఇలా వివిధ ప్రాంతాల నుంచి 45 ఫోన్ కాల్స్ వచ్చాయి. ప్రతి ఫోన్ కాల్ను స్వీకరించి.. రైతు చెప్పిన సమస్యను విని, ఆ సమస్యపై అక్కడే ఉన్న అధికారులను ఆరా తీసి, పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. ఎంత విస్తీర్ణంలో పంట వేశారు? ఇప్పటివరకు ఎన్ని కట్టలు తీసుకెళ్లారు? ఇప్పుడు ఎన్ని సంచులు కావాలి? క్షేత్రస్థాయిలో మీకు ఎదురైన ఇబ్బంది ఏమిటి? ఇంత వరకు సంబంధిత సొసైటీ-కి ఎంత సరఫరా చేశారు? ఈ రోజు ఎంత మొత్తం అందుబాటు-లో ఉంది.. ఇంకా ఎంత వస్తుంది.. ఇలా ప్రతి అంశాన్నీ క్షుణ్నంగా వివరించారు. మోతాదుకు మించి వాడకుండా సూచనలు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం... వరి నాటు- వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు- వేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు- వేసిన 60 రోజులకు మూడో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చన్నారు. రెండు, మూడో విడతల్లో అధిక దిగుబడులకు, పర్యావరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడుకునేందుకు నానో యూరియాను ఉపయోగించాలని సూచించారు. అర లీటర్ నానో యూరియాను స్ప్రే చేస్తే ఒక సంచి యూరియాను వినియోగించినట్లని వివరించగా.. తప్పనిసరిగా నానో యూరియాను వినియోగిస్తామని, తోటి రైతులను కూడా నానో యూరియా ఉపయోగించేలా ప్రోత్సహిస్తామని కొందరు రైతులు చెప్పారు. పంట విస్తీర్ణం, విడతల వారీగా అవసరమైన ఎరువులను పంపిణీ చేసే విషయంలో ఎక్కడా ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు- తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వదంతులు నమ్మవద్దని, కలెక్టరేట్లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ అందుబాటు-లో ఉందని.. రైతులు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, మార్క్ ఫెడ్ అధికారి నాగ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

**కూటమి రాకతో జోరుగా రాజధాని పనులు**



విజయవాడ,సెప్టెంబర్5: జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు ఆయినా పరిష్కారం దొరుకుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ- తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది.

అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు-అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్య్ర కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్న వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ రాజు

మంత్రాలయం(విజయసారథి):క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపి పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు తగిన శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎంపి బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ,జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ చేతుల మీదుగా స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్నందకు గర్వంగా ఉందని అవార్డు గ్రహీత వ్యాయామ ఉపాధ్యాయులు వి. నరసింహ రాజు తెలిపారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ద్వారా శాలువతో పూల మాల ప్రతిభా గుర్తింపు సర్టిఫికేట్ అందుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరానికి పాఠశాల తరఫున స్పోర్ట్స్ ఎక్సెంట్ అవార్డు 2024-25 సంవత్సరానికి గాను జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులను క్రీడలు విభాగంలో రాష్ట్రస్థాయిలోనూ మరియు జాతీయస్థాయిలోను పథకాలు సాధించినందుకు గాను స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డును జిల్లా విద్యాశాఖ తరఫున కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ రంజిత్ భాష గారి చేతులు మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందని చెప్పారు. పాఠశాల ప్రారంభం నుంచి తొలిసారి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామాగ్రిని డ్రస్సులు అందజేసి క్రీడాకారులను ప్రోత్సహించిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణారెడ్డి, ఎస్సై శివాంజల్, జనసేన నియోజకవర్గ ఇంచార్జీ బి.లక్ష్మన్న, పట్టణ ఇంచార్జీ బి.వరదరాజులు, ఎంపిటిసి మేకల వెంకటేష్ మంచాల సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప కు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేశారు.



# ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ

తిరుపతి(విజయసారథి):చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ రామకృష్ణా, సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు కోశాధికారి పట్నం గిరిజమ్మ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ కృష్ణ చరణ్, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తదుపరి కార్యక్రమంలో చిన్నారులు ఉపాధ్యాయ దినోత్సవం ఉపన్యాసాలతో పాటు, పాటల ద్వారా గురువు గొప్పతనాన్ని తెలియజేశారు. తదుపరి సమస్త జనరల్ సెక్రెటరీ కవిత రాణి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాని పిల్లలకు వివరించారు. తదుపరి సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తుల ఉన్న వారందరినీ తయారు చేసే వ్యక్తి ఉపాధ్యాయ వృత్తి అందుకే అభివృద్ధి అంటే నాకెంతో గౌరవం అన్న మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి 135వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.. తదుపరి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వారి ప్రసంగాలతో పిల్లలలో స్ఫూర్తినింపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చి ఉపాధ్యాయులను




దృశ్యాలువులతో జ్ఞాపికలతో సన్మానించారు 2025 విద్యా సంవత్సరంకుగాను గణిత ఉపాధ్యాయుడు జనార్ధన్ కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి దృశ్యాలువా, జ్ఞాపిక బహుమతులతో సత్కరించారు.... చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులు నిరాధారానికి గురై ఒత్తిడి లేని విద్యను, అవగాహనతో కూడిన విద్యను అందిస్తున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ మఠంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నడాఫ్ , ఉమాదేవి, తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ అధికారి, రాయచూర్ జిల్లా కలెక్టర్ నితీష్ శుక్రవారం వచ్చారు. ఆయనకు శ్రీ మఠం అధికారులు ఐపీ నరసింహామూర్తి, శ్రీపతి స్వామి ఘన స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మ దేవికి విశేష కుంకుమార్చన నిర్వహించి, మంగళహారతులు ఇచ్చారు. మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ శాలువాలతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు వెంకటేష్ జోషి ఏవో మాధవ శెట్టి ఇంజనీర్ సురేష్ కోనాపూర్ తదితరులు ఉన్నారు.

# మంత్రాలయంలో 200 గదులకు భూమి పూజ



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నడాఫ్ ఉమాదేవి, 200 గదులకు శుక్రవారం భూమి పూజ చేశారు. శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతుండటంతో గదుల సమస్యలు అధికంగా ఉంది. దీంతో భక్తుల సౌకర్యార్థం ఈ గదులు నిర్మిస్తున్నట్లు స్వామిజీ తెలిపారు. రూములు కట్టడంలో మంచి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డికి పీఠాధిపతి సూచించారు. కర్నూలుకు చెందిన కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డికి నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, ఇంజనీర్ సురేష్ కోనాపూర్, డోన్ రాగు తదితరులు ఉన్నారు

# అసెంబ్లీకి వరుసగా గైర్ హాజరు

## జగన్ సభ్యత్వం రద్దు కావచ్చు

## డిప్యూటి స్పీకర్ రఘురామ రాజు

భీమవరం,సెప్టెంబర్5: ప్రతిపక్ష హోదా అడుగుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ- స్పీకర్ రఘు రామ కృష్ణరాజు హాట్ కామెంట్స్ చేశారు. జగన్ చంటి పిల్లోడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా ఆయన చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయిపోతారని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల అసెంబ్లీకి బై ఎలక్షన్ వచ్చే అవకాశం ఉండవచ్చని చెప్పుకొచ్చారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు శాసనసభ సమావేశాలను బహిష్కరిస్తే ఆ పదవికి అర్హత లేనట్లు-గానే భావించాలని పేర్కొన్నారు. వయసులో పెద్దవాడిగా, శాసనసభ ఉపసభాపతిగా సమావేశాలకు జగన్ రావాలని కోరుతున్నానని అన్నారు. జగన్ సిద్ధమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని.. ఆ సవాల్‌ను జగన్ స్వీకరించాలని సూచించారు. వైసీపీ గెలిచిన 11 స్థానాలకు కూడా బై ఎలక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు.

# శెట్టిపల్లి భూ సమస్యలకు పరిష్కారం

## తొందరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ.

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంటేశ్వర్.**

**దశాబ్దాల సమస్యను పరిష్కరించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు..**

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**లబ్ధిదారులకి రెండు సెంట్లు చొప్పున సకల సౌకర్యాలతో లేఔట్ నిర్మించి త్వరలోనే అందజేస్తాం.**

**:తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

తిరుపతి(విజయసారథి):సుదీర్ఘకాలంగా ఉన్నటువంటి శెట్టిపల్లి భూముల సమస్యను నేటితో పరిష్కారమైందని రాజకీయ మరియు పరిపాలనాపరమైన సహకారంతో సాధ్యపడిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం శెట్టి పల్లె భూ సమస్యల పరిష్కారంపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు 2019లో అప్పుడున్న కలెక్టర్లు అధికారులతో చర్చించి శెట్టిపల్ల సమస్యను ల్యాండ్ పూలింగ్ పద్ధతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. శెట్టిపల్లి లో ఉన్న హౌస్ హోల్డ్ ఓనర్స్ కి 50: 50 రేషియోలో , అగ్రికల్చర్ ల్యాండ్ ఓనర్స్ కి 30:70 రేషియోలో హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. తుడా కి 65 ఎకరాలు, ప్రభుత్వనికి 90 ఎకరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇంటర్నల్ రోడ్స్, మాస్టర్ ప్లాన్ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం, త్రాగు నీరు,ఎలక్ట్రిసిటీ, పార్కుల కోసం కూడా స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. జీవో వస్తుందని ముందస్తుగా ఉహించి తుడా చైర్మన్ మేము అందరం అనేక సార్లు చర్చించి అనంతరం లేఅవుట్ వేయడానికి ఒక కొలిక్కి తీసుకొచ్చామని అన్నారు. తుడా 200 కోట్లు పెట్టుబడిపెట్టిన్ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా 225 ఎకరాల్లో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి 90 ఎకరాల్లో హై క్లాస్, వరల్డ్ క్లాసుఇన్ఫ్రాస్ట్రక్చర్ టూరిజం కి ఇతరత్రా ప్రధాన ప్రాజెక్టులకు తీసుకొచ్చి తద్వారా భూముల విలువ పెరిగే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ లో శెట్టిపల్లె భూములను పరిశీలించి ప్రజలను కలిసి అతి త్వరలో పరిష్కరించాలని తమకు సూచించారని వారి సూచనలను దృష్టిలో పెట్టుకుని ముందుకెళతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ పాలసీ ప్రకారం అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తున్నామని, శెట్టిపల్లి వారికి ఒకటిన్నర సెంట్ ఇస్తే అన్యాయం జరుగుతుంది కనుక వారికి కూడా రెండు సెంట్లు ఇచ్చే విధంగా ప్రజా ప్రతినిధులకు తెలుపగా. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా రెండు సెంట్లు ఇవ్వాలని ఆదేశించడంతో గత నవంబర్లో గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు శెట్టిపల్లి వాసులను కలిసి అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలపడం జరిగిందని అందులో భాగంగానే సమస్యను పరిష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు కృషి చేశారని, ఆయన చేసిన కృషి ఫలితంగా కూడా త్వరగా శెట్టిపల్లి సమస్య పరిష్కారం అయిందని అన్నారు. అదేవిధంగా రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సుమారు 1300 పైచిలకు మందికి రెండు సెంట్లు స్థలం వచ్చే అవకాశం ఉందని. మిగిలిన వారికి కూడా రెండు సెంట్లు కేటాయిస్తామని అన్నారు. 2500 మంది కుటుంబాలు దీని ద్వారా లబ్ధి పొందుతారని తెలిపారు. ప్రస్తుతం శెట్టిపల్లి లో స్క్వేర్ యార్డ్ కి 20000 మార్కెట్ ధర పలుకుతోందని 225 ఎకరాలకి 2000 కోట్లు ప్రాపర్టీకి రిజిస్ట్రేషన్ కి చర్యలు చేపడుతున్నామని అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ సమావేశంలో శెట్టిపల్లి సమస్య పరిష్కరించామని రెండు రోజుల్లో జీవో వచ్చే అవకాశం ఉందని అన్నారు. మొదట తుడా కు కేటాయించిన 65 ఎకరాల్లోఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులన్నీ మొదలుపెట్టి తర్వాత 30 నుండి 40 రోజులలో అక్టోబర్ 15 కల్లా పనులు పూర్తి చేసుకొని రెవెన్యూ, జిల్లా ఇన్చార్జి మంత్రుల సమక్షంలో త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు . శెట్టిపల్లె భూ సమస్య పరిష్కారంలో శెట్టిపల్లి వాసుల శ్రమ కూడా ఎంతో ఉందని అన్నారు. ఒక మోడల్ టౌన్షిప్ ను అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారని అన్నారు. తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ... శెట్టిపల్లె వాసులు ఐదు దశాబ్దాల కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నెరవేర్చారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు భూ సమస్యను నేరుగా ప్రజల నుంచే తెలుసుకునేందుకు శెట్టిపల్లిని గతంలో సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. సుమారు 2400 మంది భూ యజమానులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధి చేకూరిందని ఆయన తెలిపారు. దీంతో శెట్టిపల్లి వాసులకు దసరా ముందే వచ్చినట్లయిందని ఆయన చెప్పారు. ల్యాండ్ పూలింగ్ విధానంతో నాలుగు సెంట్లు భూమి కలిగిన సుమారు పదిహేడు వందల మందికి రెండు సెంట్లు భూమి కేటాయించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించడం సంతోషకరమని ఆయన తెలిపారు. ప్లాట్ యజమానులకు, రైతులకు వారికి కేటాయించిన నిష్పత్తిలో భూ కేటాయింపులు జరుగుతాయని ఆయన చెప్పారు. తుడా కు కేటాయించిన 65 ఎకరాల్లో లే అవుట్ లు నిర్మించి శెట్టిపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో తుడా నుంచి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి శెట్టిపల్లిని మార్చి భూములు కొట్టేయాలని ఆ పార్టీ నాయకులు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శెట్టిపల్లి భూ సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించిందనీ చెప్పారు.మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామ ప్రజలకు అన్ని వసతులతో కూడిన లేఔట్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వారికి అన్ని సౌకర్యాలతో కలిపి ఇళ్ల పట్టాలను త్వరలోనే మంజూరు చేస్తామని అన్నారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ .. శెట్టిపల్లి అనునది అన్ సెటిల్డ్ ఇనామ్ ఎస్టేట్ విలేజ్. ఈ విలేజ్ సెటిల్మెంటు 1979 నుంచి పెండింగ్లో ఉంది. శెట్టిపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని భూముల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం దానిపైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడం జరిగింది. ఎందరో ఫ్లాట్స్ కొనుగోలుదారులకు, రైతులకు ఆవేదన మిగిల్చిందని విమర్శించారు.ఈ శెట్టిపల్లి భూముల సమస్యల పరిష్కరించాలని దృఢ సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు ఆ భూముల్లో పర్యటించి సమస్యను పూర్తిగా తెలుసుకోవడం జరిగిందన్నారు. తాను అప్పుడే రైతులకు ఫ్లాట్స్ కొనుగోలుదారులకు ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం గత రెండు రోజులుగా విజయవాడలోనే వుండి క్యాబినెట్ సమావేశం అజెండాలో శెట్టిపల్లి అంశం లేదని తెలుసుకొని తాను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో చర్చించి శెట్టిపల్లి భూ సమస్యను అదనపు అజెండాలో చేర్చడం జరిగిందని వివరించారు సుమారు 227 ఎకరాల భూమిని లబ్ధిదారులకు ఇచ్చి లేఔట్ లు వేసి డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీరు, కరెంటు సౌకర్యం అభివృద్ధి చేస్తామన్నారు. 2019లో జీవో నెంబర్ 60 ప్రకారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తుడా వైస్ చైర్మన్, ఆర్డిఓ, తహసిల్దార్, తో కమిటీ వేశారు. ఈ




కమిటీ నివేదిక ద్వారా జీవో నెంబర్173 ను రెవెన్యూ యక్ట్ ప్రకారం 2019 జారీ చేశారు. ఈ జీవో ప్రకారం హౌస్ ఫ్లాట్స్ దారులకు50శాతం, గవర్నమెంట్ కు 50 శాతం,రైతులకు 30% గవర్నమెంట్ కు 70% ప్రకారం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.హౌస్ ప్లాట్స్ దారులు 2320 మంది. వ్యవసా రైతులు 248 మందిగా నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ భూముల్లో తుడాకు 65 ఎకరాలు కేటాయించడం జరిగింది.దీని ద్వారా సమకూరు ఆదాయంతో లబ్ధిదారులకు ఇవ్వవలసిన 227 ఎకరాలను అభివృద్ధి చేసి అతి త్వరలో లబ్ధిదారులకు ఫ్లాట్లను అందజేసి వారి ముఖాలలో చిరునవ్వున చూస్తామని చేశారు.

# జగపతినగరంలో స్మార్ట్ రేషన్ కార్డులు కార్డులు పంపిణీచేసినబిజెపి, జనసేననాయకులు

కాకినాడ(విజయసారధి): కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను బిజెపి, జనసేన నాయకులు లబ్ధిదారులకు శుక్రవారం సాయంత్రం పంపిణీ చేశారు. మండల బిజెపి నాయకులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేషన్ దుకాణనికి చెందిన కార్డులు అర్హులైన కుటుంబాలకు అందచేయబడ్డాయి. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, అక్రమాలకు చెక్కు పడుతుందని స్పష్టం చేశారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి అవంతరాలు లేకుండా సరుకులు అందేలా కూటమి ప్రభుత్వం ఈ నూతన విధానం చేపట్టిందని అన్నారు. లబ్ధిదారులు ఈ సౌకర్యం తమకు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శరకణం రాజబాబు, పెద్దకాపు, త్రిమూర్తులు, సత్తిబాబు. జనసేన నాయకులు మండల ఉపాధ్యక్షుడు గంధం ప్రభాకర్, నాగ నబోయిన శివ, చిక్కల భగవాన్, నంది, రమణ, సుబ్రహ్మణ్యం, ఆళ్ల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com